ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

BIRTHDAY & WEDDING CAKES
Specialists
KARACHI BAKERY
మోజంజాహీమార్కెట్, సిండికేట్ బ్యాంక్ ఎదురుగా హైదరాబాద్, ఫోన్ 43502
(KHAN & SONS)

నాణ్యతకు దార్ఢ్యానికి మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్ రోలింగ్ షట్టర్స్ తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-3-1024 కవాడిగూడ సికిందరాబాద్-3 ఫోన్: 77757

112854

సంపుటి : 13 సంచిక 227 * సికిందరాబాద్ 10—6—1973 ఆదివారం * 8 పేజీలు : 16 పైసలు

పంత్‌రాకసందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్‌వర్గాల బలాబలాల ప్రదర్శన సన్నాహాలు

ప్రజాప్రభుత్వ పునరుద్ధరణకు తోడ్పడడానికి చెన్నారెడ్డి సుముఖత

హైదరాబాదు జూన్ 9 (పి. టి. ఐ)

కేంద్ర హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి పంత్ ముల్కీ నిబంధనల ప్రతిష్టంభనను పరిష్కరించడం కోసం రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపడానికి జూన్ 11న నగరానికి వస్తున్నారని ఢిల్లీనుండి వార్త రావడంతోటే సమైక్యతావాద, వేర్పాటువాద శాసనసభ్యులకు చెందిన వివిధ వర్గాల మధ్య ముమ్మరంగా సమాలోచనలు, సంప్రతింపులు ప్రారంభమైనాయి.

శ్రీ పంత్ ఇక్కడ రెండు మూడు రోజులు మకాంచేసి వివిధ వర్గాల మధ్య విభేదాలను తగ్గించడానికి, ఏకాభిప్రాయం సాధించడానికి ప్రయత్నిస్తారు

కాంగ్రెస్ శాసనసభ్యులకు చెందిన వివిధ వర్గాలవారు రాష్ట్ర సమస్య శాశ్వత పరిష్కారానికి తమ తమ ప్రతిపాదనలను గురించి తమ ప్రతిపాదనలకుగల సమర్థనను గురించి శ్రీ పంత్‌కు తెలియజేస్తారు.

బేషరతుగా సమైక్యతను కోరుతున్న ఆంధ్ర కాంగ్రెస్ శాసనసభ్యులు బేషరతు సమైక్యత అంటే తమ శాసనమేమిటో వివరిస్తూ శ్రీ పంత్‌కు మెమొరాండం సమర్పించాలని నిశ్చయించుకున్నారు. శ్రీ పంత్ ఇక్కడ జరిపే చర్చల్లో కేవలం శాసన పరిస్థితి అవగాహనకు మాత్రమే పరిమితం కాకుండా సమస్యపై కేంద్రీకృత పరిశీలన అత్యంగా సాగితే బాగుండేదని ఆంధ్ర సమైక్యతావాద శాసన సభ్యులవర్గం ప్రకటించింది తన అభిప్రాయం చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనుచర వర్గం వారు ఉభయ ప్రాంతాల ప్రజల ఉద్దేశాలను దృష్టిలో పెట్టుకొని ఇరుపక్షాలూ సిలెంతఎక్కువ సంతృప్తి నీయగలిగే పరిష్కారం రూపొందించడం అవసరమన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

ఆంధ్ర వేర్పాటువాదుల మౌనం

శ్రీ పంత్ పర్యటన నేపథ్యంలో ఆంధ్ర కాంగ్రెస్ వేర్పాటువాదులు మౌనం వహించారు. స్వగ్రామమైన కోయిలకుంట్లలో ఉన్న వారి నాయకుడు శ్రీ బి. వి సుబ్బారెడ్డి వర్తమానం పంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి శ్రీ పంత్‌ను కలుసుకోవడానికి ఆయన ఇక్కడికి రావచ్చు.

తెలంగాణా కాంగ్రెస్ పోరం నాయకుడు డాక్టర్ ఎం చెన్నారెడ్డి నేడు తమ అనుచరులతో సమాలోచనలు జరిపిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ పంత్ తమతో చర్చించ దలచుకొంటే మాటాడడానికి తాము సిద్ధమేనన్నారు శ్రీ పంత్ సాహసించి కొంత దూరదృష్టితో ఆలోచించి ఆచరణ యుతమైన వాస్తవికాంశాలను గుర్తించి వ్యవహరిస్తే ఆయన పర్యటన సార్థకం కాగలుగుతుందని శ్రీ చెన్నారెడ్డి అన్నారు

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ డాక్టర్ రెడ్డికి ఒక లేఖ వ్రాస్తూ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి నెలకొన్నదని కాబట్టి రాష్ట్ర ప్రజల శ్రేయస్సును కోరుతున్న వారందరూ ఒక చోట కూర్చొని సర్వ సాధారణంగా ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నించాలని సూచించారు.

తెలంగాణా రక్షణలపై చెన్నారెడ్డి వైఖరి

సమస్యకు పరిష్కారం కనుగొనడంలో ప్రజలకు ప్రమేయం కలుగ జేయడం అవసరమని డాక్టర్ చెన్నారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తమ అభిప్రాయాన్ని ప్రకటించారు

ఏడాది తర్వాత సమస్యపై అభిప్రాయ సేకరణ జరుపడానికి అంగీకరించే పరిస్థితి రాష్ట్రంలో ప్రజా ప్రతినిధుల ప్రభుత్వ పునరుద్ధరణకు తోడ్పడడానికి తాము సుముఖంగా ఉన్నామని తెలంగాణా వేర్పాటువాద కాంగ్రెస్ వర్గం నాయకుడు తమ వైఖరిని స్పష్టం చేశారు. తన నాయకత్వంలోగల పూర్వపు తెలంగాణా ప్రజాసమితి కాంగ్రెస్‌లో విలీనం కావడానికి దాటివేసిన పట్నాల్ పథకానికి ప్రజాభిప్రాయ సేకరణ అనుగుణంగాఉందని ఆయనఅన్నారు.

1974లో సమస్యపై పునర్విచారణ జరుపడానికి పట్నాల్ పథకం అవకాశం కల్పిస్తుందని అప్పటివరకు తెలంగాణా రక్షణలకు సంబంధించిన ప్రస్తుత ఏర్పాట్లు యథాతథంగా కొనసాగ వలసిందేనని డాక్టర్ చెన్నారెడ్డి స్పష్టంచేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె రాజమల్లు సూచించిన పథకాలు గుడ్డెద్దు చేనులో పడినట్టున్నదని వాటి ఊసే తమకు పట్టదని రాష్ట్ర విభజనను కోరుతూ తమ అభిప్రాయాన్ని బాహాటంగా ఇదివరకే ప్రకటించామని ఆయన అన్నారు

రాజమల్లుపై ప్రజాసమితి నాయకుని విమర్శ

హైదరాబాద్, జూన్ 9

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు రాజమల్లు, మరికొంత మంది సమైక్యతావాదులు తమ ప్రయోజనాల కొరకు తెలంగాణాను అమ్మజూపుతున్నారని తెలంగాణా ప్రజా సమితి నగర శాఖాధ్యక్షుడు శ్రీశీతల్‌సింగ్ అక్కడి విమర్శించారు.

రాజమల్లు సూచించిన పథకంగాని, మరే సమైక్యతావాది సూచించిన పథకంగాని తెలంగాణా ప్రజలకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ, ప్రస్తుత సమస్యకు విభజన ఒక్కటే పరిష్కార మార్గమని ఉద్ఘాటించారు

అసలు సమస్యను విడిచి, ముఖ్యమంత్రి పదవికోసం కాంగ్రెస్ వాదులు తమలో తాము పోట్లాడుకొంటున్నారని. వీరి మాటలను విని కేంద్ర ప్రభుత్వం మోసపోరాదని హెచ్చరించారు. ఇరు ప్రాంతాల అభివృద్ధికి విభజనఒక్కటే సాధనమనే విషయం కేంద్ర వాయకులు ఇప్పటికైనా గుర్తించాలని కూడా శ్రీ శీతల్‌సింగ్‌అక్కడి పేర్కొన్నారు.

తెలంగాణా ఉపాధ్యాయ సంఘాధ్యక్షుని విమర్శ

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె రాజమల్లు పతిపాదించిన కంతసూత్ర పథకం తెలంగాణా సిబ్బంది, తెలంగాణా ప్రజల ప్రయోజనాల విషయంలో పూర్తిగా దాసోహమనడం తప్ప మరొకటి కాదని తెలంగాణా ఉపాధ్యాయ

(మిగతా 2వ పేజీలో)

గోడకూలి 18 మంది కార్మికుల దుర్మరణం

జబల్పూర్ జూన్ 9 పి. టి. ఐ)

ఇక్కడికి 100 కిలో మీటర్ల దూరంలోని కట్ని సమీపాన వానంవల్ల గోడకూలి ఏడుగురు స్త్రీలు. ఇద్దరు పిల్లలతో సహా 18 మంది క్వారీ కార్మికులు దుర్మరణం పాలైనారు ఈ దుర్ఘటన నిన్న సంభవించింది పని నుండి ఇంటికి తిరిగి వెడుతుండగా వానరావడంతో వారా గోరవద్ద నిలబడ్డారు అంతలో గోడ కూలింది అక్కడికక్కడ మరణించిన 18 మంది కాక, మరి 38 మంది గాయపడ్డారు

తీవ్రంగా గాయపడ్డ వారిని ఆసుపత్రిలో చేర్చారు మిగిలిన వారికి ప్రథమ చికిత్స చేసి పంపి వేశారు.

సుప్రసిద్ధ విద్యాసంస్థ
సాపితము: 6-6-1949
శ్రీ రామా రూరల్ కళాశాల (గురుకులము)
లాల్ బహదూర్ గార్డెన్స్—చిలుమూరు
(వయా) అనంతవరం, తెనాలి R.M.S. గుంటూరు జిల్లా
పునఃప్రారంభము 10-6-1973
ప్రవేశము
ఐదవ తరగతి నుండి (7వ తరగతి పయివేటు పరీక్ష తర్వీదుతోపాటు)
ఆంధ్ర మెట్రిక్ వరకు సుశిక్షణ
మాసంస్థ సామాన్య గ్రామీణమయ్యు మాతృ సంస్థయై నగరాలైన హైదరాబాద్, సికిందరాబాద్ లోగల, పట్టణాలైన నిజామాబాద్, వరంగల్ మధిర, తుపనగిరి, రాజమండ్రి, పాలకొల్లు, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నర్సారావుపేట, తెనాలి, బాపట్ల ఒంగోలు రేపల్లె నెల్లూరు, కర్నూలు, అనంతపురంలోను తత్ప్రాంతమందునుగల తల్లిదండ్రుల నాకర్షించినది తమ బిడ్డలను, పంపి తల్లిదండ్రులు తగు ప్రయోజనాన్ని పొందుచున్నారు మరియు ప్రవాసాంధ్ర విద్యార్థుల చదువులకు తగు అవకాశ మిచ్చుచున్నది గత సంవత్సరం జరిగిన ఒడుదుడుకులకు లోనుగాక క్రమ పద్ధతులలో నడపిన యొక సంస్థయని మన్ననలందినది మా సంస్థ విజ్ఞానవంతులు మా సంస్థలోని విశేషాన్ని వివరాలను గమనించి బిడ్డల విజ్ఞానాభివృద్ధికి దోహదమిత్తురు గాక:
లేబరేటరీ హాస్టల్ వసతులు కలవు
నియామవళి వివరములకు ఫోన్ నెం: 39 కొట్టండి.
మేనేజరు ప్రిన్సిపాల్
కొలసాని వెంకటసుబ్బయ్య చౌదరి కె. ఎం. మధుసూదనరావు M.A. B.Ed,
(SUVARNA)

బియ్యం దిగుమతికి అవకాశాలు లేవని అమ్రిక్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ జూన్ 9 (యు ఎన్ ఐ)

ఖరీఫ్ పంటకాలంలో కాయధాన్యాల ఉత్పత్తిని ఎక్కువ చేయాలని పపంచ బ్యాంక్ వ్యవసాయ సలహాదారు డాక్టర్ అమ్రిక్‌సింగ్ బీమా రైతులను ఉద్బోధించారు పపంచమంతటా వరి సాగు దెబ్బతిన్నదనీ, బియ్యం దిగుమతి చేసుకోవడానికి అవకాశాలు లేవని ఆయన అన్నారు

కేంద్ర పశుసంవర్ధక వ్యవసాయ కమిషనర్‌గా పని చేసిన డాక్టర్ బీమా గౌరవార్థం ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ 1973-74 పంటకాలంలో కాయధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 670 లక్షల టన్నులు సాధించగలిగితే పభుత్వం నుండి పూర్తి సహాయాన్ని రైతులు ఆశించవచ్చునని ఆయన అన్నారు.

సమితి సభ్యత్వానికై ఈనెలలోనే ఉభయ జర్మనీల దరఖాస్తు

బెర్లిన్, జూన్ 9 (ఎ పి)

ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వానికై ఉభయ జర్మనీలు ఈనెలలోనే బహుశా 18వ తేదీనాడు దరఖాస్తు పెట్టుకోనున్నదని పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి నిన్న ఇక్కడ వెల్లడి చేశారు

ఉభయ జర్మనీల మధ్య సామరస్య పూర్వక సంబంధాలు నెలకొల్పడానికి తోడ్పడే ఒప్పందం ధృవీకరణ పత్రాల మార్పిడి ఈనెల 20న జరుగుతుంది. ఒప్పందము 21వ తేదీనుండి అమలుజరుగుతుంది.

ఉభయ జర్మనీల విదేశాంగ మంత్రులు సమావేశానంతరం వెలువడిన అధికార ప్రకటన ఈవిషయం వివరించింది.

'ధాన్యాల టోకువ్యాపార జాతీయం నిర్ణయంలో మార్పు ప్రసక్తిలేదు'

కేంద్ర ఆర్థిక మంత్రి చవాన్ ఉద్ఘాటన

బొంబాయి జూన్ 9 (యు ఎన్. ఐ)

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయంచేసే నిర్ణయంలో మార్పు ప్రసక్తి లేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ అన్నారు అయితే ఈ నిర్ణయాన్ని అమలు జరపడంలో ఏవైనా పర్యవాట్లు అవసరం అనుకుంటే వాటిని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన అన్నారు

"ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయాలన్నది మౌలికమైనసిద్ధాంత పరమైన నిర్ణయం దీనిని ఏ పరిస్థితులలోను వదలకునే ప్రసక్తిలేదు" అని ఆయన బొంబాయి పదేశ్ కాంగ్రెస్ కమిటి "ప్రస్తుత పరిస్థితి" అన్న అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

స్వార్థ పరమైన పరులు సంపన్నులైన రైతులను పెడదారి పట్టిస్తున్నారని శ్రీ చవాన్ చెప్పారు సంపన్న రైతులు మిగులు ధాన్యాలను అమ్మకపోతే ప్రజలు పసులతో గడపవలసి వస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలనిఆయన అన్నారు పార్టీ నిర్ణయం గురించి రైతులకు వివరించి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని అమలు జరపడంలో తోడ్పడడం పార్టీ కార్యకర్తల విద్యుక్త ధర్మమని ఆయన చెప్పారు

అత్యవసర వస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయని శ్రీ చవాన్ అంగీకరించారు. ధాన్యాల ఉత్పత్తి తగ్గడమే ఇందుకు కారణమని ఆయన చెప్పారు

ఖరీఫ్ పంట కాలంలో ఈ లోటును సవరించడానికి యత్నాలు జరగాలని ఆయన చెప్పారు ఆహార ధాన్యాలను సరిగా పంపిణీ చేయడం ద్వారా కూడా ధరలను అదుపులో పెట్ట వచ్చునని ఆయన చెప్పారు

సిద్ధాంత పరంగా పార్టీలో మౌలికమైన విభేదాలు లేవని ఆయన అన్నారు కొందరు సౌర్ధ పరులయిన కొన్ని ప్రాంతాలలో విభేదాలు ఏర్పడినాయని, అయితే పార్టీ నాయకత్వానికి వీటిని పరిష్కరించగల శక్తి ఉన్నదని ఆయన తెలిపారు

గుప్త ధనం నిర్మూలనకు ప్రభుత్వం బాంబే కమిటి సిఫార్సుల ఆధారంగా ఒక శాసనాన్ని రూపొందించినదని ఆయన చెప్పారు.

గుజరాత్ గ్రూపులమధ్య సయోధ్యకు యత్నాలు

న్యూఢిల్లీ, జూన్ 9 యుఎన్ఐ

గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని అధికార పక్షంగా తిరుగుబాటువర్గ-అధిష్ఠానవర్గం మధ్య నేడు జరిగిన చర్చలో కొంత పురోభివృద్ధి కనిపించినది.

శాసనసభ పక్షంలోని రెండు వర్గాల మధ్య గల భేదాభిప్రాయాలు తొలగించడానికి వీలుగా ఇక్కడ జరుగుతున్న చర్చలో పాల్గొనవలసిందిగా గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామదాస్‌ఓదూను, జి.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ జీవాభాయి దార్జీని అధిష్ఠానవర్గం ఆహ్వానించినది.

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధింపునకు హెచ్చు అవకాశాలు

న్యూఢిల్లీ, జూన్ 9 (యుఎన్ఐ)

ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధింపునకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు

రాష్ట్రంలో వస్తుత రాజకీయ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్రపతిపాలన విధింపుతోసహా అనేక ప్రత్యామ్నాయ మార్గాలను ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నేడిక్కడి సమావేశమై చర్చించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ వెల్లడించారు

మంత్రివర్గం చర్చల సరళిగురించితెలపటానికి శ్రీ త్రిపాఠీనేడు పొద్దుపోయినప్పిమ్మటగాని, రేపు ఉదయంగాని ప్రధాని శ్రీమతి ఇందిరను కలుసుకుంటారని భావిస్తున్నారు.

నేటి మంత్రివర్గ సమావేశం అనధికారికంగా జరిగినదని ఆయన చెప్పారు: నేటి సమావేశానికి ముగ్గురు మంత్రులు హాజరు కాలేదు

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధింపు లేక మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి రేపు తుది నిర్ణయం గైకొనవలుతుందని ఆయన తెలిపారు

ఇటీవలి సాయుధ పోలీసుల తిరుగుబాటు అనంతరం ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనేందుకుఅవసరమనుకున్న నిర్ణయంగైకొనేందుకు మంత్రివర్గం ముఖ్యమంత్రికి అధికార మిచ్చినట్లు తెలిసింది

కేంద్ర నాయకులతో చర్చలు జరిపిన అనంతరం శ్రీ త్రిపాఠి తన మంత్రివర్గ సహచరులను చర్చలకోసం ఇక్కడకు పిలిపించారు.

తాను మిగతా ముగ్గురు మంత్రుల రాజీనామా ఎదురుచూస్తున్నానని శ్రీ త్రిపాఠి తెలిపారు

సాయుధ పోలీసుల తిరుగుబాటు సంబంధపరిస్థితి దేశ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన నిర్ణయం గైకొనేందుకు మంత్రివర్గం తిరిగి రేపు సమావేశమవుతుందని ఆయన చెప్పారు.

నిర్ణయాలు గైకొనే విషయాన్ని ప్రధాని తనకే వదలివేసారని ఆయన తెలిపారు,

ఇద్దరు కేంద్ర మంత్రులు శ్రీయుతులు హెచ్ ఎన్, బహుగుణ ఎల్ ఎన్, మిశ్రా నేడువేర్వేరుగా శ్రీ త్రిపాఠీనికలుసుకున్నారు,

ముఖ్యమంత్రిగా కొనసాగినా, లేకున్నా తాను దానిని గురించి పెద్దగా పట్టించుకొనేది లేదని శ్రీ త్రిపాఠి అన్నారు. అధిష్ఠానవర్గం సమస్యను పరిష్కరించేందుకు అవసరమైతే తాను పదవినుండి వైదొలగుతానని ఆయన అనేకసార్లు అన్నట్టు అభిజ్ఞ వర్గాలవల్ల తెలిసింది,

పాండే వ్యతిరేక, అనుకూల వర్గాల అభిప్రాయాల సేకరణ

పాట్నా, జూన్ 9 (పిటిఐ

బీహారు కాంగ్రెస్ వ్యవహారాల గురించి పరిశీలించడానికై వచ్చిన ఎఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ నేడు ఉదయం ఇక్కడ 11 మంది కాంగ్రెస్ శాసన సభ్యులను ఇంటర్వ్యూ చేసి, ముఖ్యమంత్రి పదవి నుండి శ్రీ కేదారపాండే తొలగింపు విషయము గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు

బీహారు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విద్యాకరకవి, ఆర్థిక మంత్రి శ్రీ దరోగా ప్రసాద్ రాయ్. విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ జగన్నాథమిశ్రా శ్రీమతి మరకతం చంద్రశేఖర్‌ను కలుసుకున్నవారిలో ఉన్నారు

ఆమె గత గురువారంనాడు ఇక్కడికి వచ్చినది మొదలు ఇంతవరకు 156 మంది కాంగ్రెస్ శాసన సభ్యులను ఇండివ్యూ చేశారు శ్రీ పాండేను ముఖ్యమంత్రి పదవి నుండి తప్పించాలంటూ తిరుగుబాటు వర్గం శాసన సభ్యుల వాదనపట్ల ఈ 156 మంది శాసన సభ్యుల అభిప్రాయాలను ఆమె సేకరించారు.

ధన్‌బాద్ గనులవద్ద కార్మికులపై కాల్పులు

ధన్‌బాద్ జూన్ 9 (యుఎన్ఐ)

ఇక్కడకు 56 కిలో మీటర్ల దూరంలోని సెంట్రల్ కుసుంద బొగ్గు గని వద్ద కూలీలు, కార్మికుల నాయకత్వంలోని కార్మికుల బృందంపై గురువారంనాడు పోలీసులు, కారం పొడిగల బొగ్గుగనుల సంస్థ భద్రతా దళం ఇవాళ్టి ఇరువైపులు తొందరపెగా కాల్పులు జరిపారని ఇక్కడకు అధికారికంగా వార్త అందినది

ఆత్మరక్షణకోసం కాల్పులు జరిపినట్టు అధికారవర్గాలవారు చెప్పారు.

అంతకుముందు కార్మికులు జరిపిన దాడిలో ఎనిమిది మంది పోలీసులు, కంపెనీ భద్రతాదళానికిచెందిన ఏడుగురు జవాన్లు గాయపడినట్టు చెబుతున్నారు

మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోని కార్మికసంఘాల యూనియన్ చందాలు వసూలుకై రెండు రోజుల క్రిందట గనికి వెళ్లిన సందర్భంలో అతనిపై ఐ ఎన్ టి యు సి నాయకత్వంలోని కార్మికులు దౌర్జన్యం చేయడం గొడవలకు కారణమైనది. మార్క్సిస్టు పార్టీ అనుయాయులుతిరగబడి ఐ ఎన్ టి యు సి నాయకత్వంలోని కార్మికులపై దౌర్జన్యానికి పాల్పడి, వారి యూనియన్ ఆఫీసుపై దాడిచేసి ధ్వంసంచేసినట్టు పోలీసులు చెప్పారు.

పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు, భద్రతాదళం జవాన్లు రాగా వారిపై కూడా దాడి చేసినట్టుచెబుతున్నారు.

ఏజెంటు కావలెను
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో మా పత్రికలు "దక్కన్ క్రానికల్" మరియు "ఆంధ్రభూమి" ని తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటుగా పనిచేయుటకు విద్యావంతుడైన ప్రముఖుడగు వ్యక్తి కావలెను ఇతర వివరాలకు: సర్క్యులేషన్ మేనేజరు "ది దక్కన్ క్రానికల్" 38—సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్—500003 కు వ్రాయండి

పాక్ యుద్ధఖైదీలపై త్వరలో విచారణ: ముజీబ్ ప్రకటన

న్యూయార్క్ జూన్ 9 (పిటిఐ)

మూకుమ్మడి హత్యలకు, పాల్పడినలేదా పురికొల్పిన పాకిస్తాన్ యుద్ధఖైదీలపై అతి త్వరలో విచారణ జరిపిస్తామని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ పునరుద్ఘాటించారు

బుధవారం పత్రికా సమావేశంలో మాసాంతంలోగా ఈ విచారణ ప్రారంభం కావచ్చునని ముజీబ్ సన్నిహితవర్గాలవారు తెలిపారు

ఏదో పరిహారంలో కాకుండా మానవత్వాన్ని మంటగలిపారన్న కారణం చేత మాత్రమే 195 మంది పాక్ యుద్ధఖైదీలపై విచారణ జరిపించడానికై సిద్ధపడుతు ఆయన 'న్యూయార్క్ టైమ్స్' పత్రికకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో వివరించారు

'మానవత్వంపట్టజరిగిన మహాపరాధాన్ని మరచిపోజాలమ'ని ఆయన అన్నారు

భారత ఉపఖండంలోని వాస్తవ పరిస్థితులను, ముఖ్యంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించిన దన్న నగ్న సత్యాన్ని పాకిస్తాన్ గుర్తించక పోవడం లేదా అంగీకరించకపోవడం పట్ల 'బంగ బంధు' నిరసన వ్యక్తంచేసారు

"పాకిస్తాన్ మమ్మల్ని గుర్తించలేదు అయితేనేం ఇంతవరకు వంద దేశాలు మమ్మల్ని గుర్తించాయి పాకిస్తాన్ పరిగణనలోనికి తీసుకోకపోయినా మాకుఫరా లేదు వాస్తవాన్ని విస్మరించి, బంగాదేశ్ ఇప్పటికే తమ దేశంలో అంతర్భాగమేనని పాకిస్తాన్ పాలకులు మూర్ఖపు పట్టుతో వ్యవహరిస్తే చేసేదేమీలేద"ని ముజీబ్ అన్నారు

ఉపఖండంలో శాంతి నెలకొనాలన్నదే తమ వైదేశిక విధానమని ఆయన అన్నారు అమెరికా రష్యా చైనా, పాకిస్తాన్ పతి ఒక్కరితోనూ స్నేహంగా ఉండాలనేది తమ అభిమతమని బంగ్లా ప్రధాని ప్రకటించారు.

హోటల్ సౌకర్యాల అభివృద్ధికి రుణ సహాయ పథకం క్రింద 12 కోట్లకు పైగా మంజూరు

న్యూఢిల్లీ జూన్ 9 (యుఎన్ఐ)

హోటల్ సౌకర్యాల అభివృద్ధి కోసం వినోద యాత్రా విషయాలశాఖ రూపొందించిన రుణ సహాయ పథకం క్రింద చేపట్టిన పన్నెండు హోటళ్ళ నిర్మాణం వచ్చేమార్చికి పూర్తవుతుంది. అప్పుడు దేశంలో హోటల్ గదుల సంఖ్య 1,250 పెరుగుతుంది.

ఈ పథకాలుకాక, మరి 29 పథకాలను కూడా వినోదయాత్రా విషయాల శాఖ మంజూరు చేసినదనీ, వాటిలో లొమ్మిది పథకాల అమలు పూర్తయినదనీ, తక్కిన వచ్చే ఆర్థిక సంవత్సరంలో పూర్తి కావడంతో అదనంగా 800 హోటల్ గదులు ఏర్పడుతాయని అధికార వర్గాలవారు తెలిపారు.

హోటల్ సౌకర్యాల అభివృద్ధికి రుణ సహాయ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటినుండి హోటల్ పరిశ్రమలో నిర్మాణ కార్యాకలాపాలు విపరీతంగా పెరిగాయి. ఆ పథకం క్రింద గత సంవత్సరం వరకు 12 కోట్ల 73 లక్షల రూపాయల మొత్తాన్ని రుణాల రూపంలో మంజూరు చేశారు

మంజూరైన రుణాలలో ఎక్కువభాగం నాలుగు నక్షత్రాలు, మూడు నక్షత్రాల తరగతి హోటళ్ళకే ఇవ్వబడినవి ఐదు నక్షత్రాల తరగతి హోటళ్ళ మూడింటికి మాత్రమే రుణ సహాయం లభించింది.

ఐదవ ప్రణాళికా కాలంలో హోటల్ గదులు మరి ఇరవై వేలు అవసరమౌతాయని అంచనా వేశారు. అదనపు అవసరాలను తీర్చడానికి 230 కోట్ల రూపాయల వ్యయము [illegible] అందులో 190 కోట్ల

(మిగతా 2వ పేజీలో)

ADMISSION - NOTICE - FOR AERONAUTICAL ENGINEERING
RECOGNISED BY GOVT. OF INDIA & UNION STATES AS B. E. & B.Tech. DEGREE.
Admissions are going on for limited seats for Boys & Girls, By Post & In-person, Employed & Unemployed
COLLEGE ALSO OFFERS TRAINING FOR :-
GRADUATESHIP (B E) :- AMIE (India) Studentship, Section 'A' & 'B' in Civil, Mech., Electrical Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering Telecommunication (AMITE), Electronics & Radio Engineering (IERE-U K) Marine Engineering (U K) Production Engineering (U K), Naval Architect (U K) Chemical Engineering (AMII CHEM E.), Studentship Section A & B' & Metal Engineering (I.I M - India) (All the above courses are recognised by the Govt of India and all Indian Union States as Equ to B E or B Tech Degree)
GRADUATESHIP - Automobile Engineering (AMIAE), Studentship, Section A' & B', A M I M I (India) - Diploma Standard in Automobile Engineering (This college is having its own up-to-date laboratory for practicals and also approved examination centre)
STATE BOARD OF TECHNICAL EDUCATION A P DIPLOMA - L.C.E., L M E L.E.E & L C R E (Entrance and Final Year). GOVT OF A P. DIPLOMAS Civil, Mechanical & Electrical CITY & GUILDS (London) :- Electrical Diploma (LEE) Radio & T V GOVT OF INDIA :- Radio Officer's course GOVT OF A P - Agriculture Engineering & DIPLOMA COURSE IN REFRIGERATION & AIR-CONDITIONING
ADMISSION QUALIFICATIONS —
S S C or H S C or P U C or B Sc or Diploma Holders with any subjects.
[illegible]
OFFICE HOURS 8 a m to 2 p m & 4 p m to 8 p m Sunday 9 a m to 1 p m
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS
DETAILED PROSPECTUS - Rupees three Cash OR Rupees Four by Money order
THE COLLEGE OF ENGINEERS
CHIKKADPALLI, HYDERABAD-500020. (INDIA).
WIPIN CHANDER AMICE (USA) MIMI, MIBM (I) Officer Incharge
P N SOMAN B.Sc., B. E., MIE (I) Principal

పంచాంగం

ఆదివారం, జూన్ 10

స్వస్తి శ్రీ చాంద్రమాన ప్రమాదినామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల దశమి మధ్యాహ్నం గం. 8-40 నిం॥ల వరకు తదుపరి ఏకాదశి హస్త ఉదయం గం 10-48 నిం॥ల వరకు తర్వాత చిత్త వర్జ్యం సాయంత్రం గం 7-22 నిం॥ల నుండి గం 9-06 నిం॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహవసతి యందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ. గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగసభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్టాకులు, షేర్ల ధర హెచ్చును మూనెలు, మూనె గింజలు, పతి జనపనార యధాతథముగా నుండును

ఆంధ్రభూమి

ఆదివారం 10, జూన్ 1973

ఖేలగామారిన ధరల పెంపుదల

పనన్నతి, స్వేచ్ఛా విక్రయానికి అనుమతించిన చక్కెరా:- రెండింటి ధరల్ని కేంద్రప్రభుత్వం నిన్నటాక మొన్న పెంచింది:- ఆ నిర్ణయం కలిగించిన ఆశ్చర్యంనుండి, బాధనుండి ప్రజలింకా తెప్పరిల్లనే లేదు, యింతట్లోనే ప్రభుత్వం మరో ధరల పెంపుదల బాణం ప్రయోగించింది:- పెట్రోలియమ్ పదార్థాల ధరల్ని స్వల్పాతి స్వల్పంగా హెచ్చించినట్లు చల్లని కబురు అందించింది:- పదిహేను రకాల పెట్రోలిమ్ పదార్థాల వెల పెంచుతూ:- "కిరసనాయిలు ధర జోలికి మాత్రం పోకండా యధాతథంగా ఉంచేశాము:- అది సామాన్య జనులకు విధిగా కావలసిన వస్తువు కనుక దాని ధర పెంచితే, సామాన్యులు బాధ పడతారుకనుక వదిలేశాము" అంటూ ఘనంగా ప్రజల వెన్ను నిమిరారు:- అర్భక వర్గాలంటే సర్కారువారికి ఎంత అభిమానం:- జనావళి అందరూ కృతజ్ఞతతో అంజలి ఘటించాలి:- సరే, తక్కిన పెట్రోలియమ్ పదార్థాలంటే ఏమిటి:- మోటారు కార్లకూ, స్కూటర్లకూ ఇంధనంగా ఉపయోగించే పెట్రోలునుండి, బస్సుల ఇంధనం డీసెల్ అయిలూ, అన్ని మోటార్ వాహనాలకూ కావలసిన తక్కిన రకాల అధిక సాంద్రత నూనెలూ-మొదలైనవన్నీ జాబితాలో ఉన్నాయి:- యివాళ గృహాలలో వంట వార్పులకు, ఇంధనంగా ఉపయోగించే "గ్యాస్" సిలెండర్లధరకూడా రవ్వంత పైకి లేస్తుంది:- అర్భక వర్గాలవారు పెట్రోలూ, వంట ఇంధనం గ్యాస్, ఉపయోగించరుగనుక,వాటి ధరల పెరుగుదలసామాన్యుల్ని బాధించనేరదని స్థూలదృష్టికి అనిపిస్తుంది:- నిజమేగాని, యివాళ సామాన్యులంటే ఎవరు:- అడుగుమెట్టుల మధ్య తరగతి కుటుంబాలవారూ, పారిశ్రామిక కార్మికులూ,- చాలామంది యివాళ వంట వార్పుల ఇంధనానికి గ్యాస్ ఉపయోగిస్తున్నారు:- వాళ్లంతా ధనిక వర్గాల వారు అందామా:- ఏ ప్రమాణాన్ని బట్టి చూసినా, వాళ్లు ధనికులు కారు:- పరిమితాదాయాల కష్టజీవులు:- గ్యాస్ అనేది యివాళ "విలాసవస్తువు" కాదు:- నిజానికి బొగ్గు, కిరసనాయిలు, వంట చెరుకు,-వాటి ధరలతో పోలిస్తే, గ్యాస్ వాడకమే కాస్తంత చవక:- అలాంటిది విలాస వస్తువు ఎలా అవుతుంది:- ఇక పెట్రోలు ధర సంగతి:- యివాళ మధ్యతరగతి అడుగుమెట్టుల ఉద్యోగులు కూడా ఎలాగో తంటాలుపడి స్కూటర్లూ, చిన్నచిన్న మోటారు సైకిళ్ళు కొనుక్కుంటున్నారు:- వాళ్ళ ఖర్చు రూపాయో, రెండో పెరుగుతుంది:- స్వల్పం అంటోంది ప్రభుత్వం:- జీవనావసర వ్యయాలలో ప్రతి పద్దు మీదా యిలా రూపాయి, రెండూ పెరిగితే, ఆదాయం తాలూకు కొనుగోలుశక్తి క్షయరోగివలె క్షీణిస్తున్నట్లే కదా?

పెట్రోలు ధర పెరుగుదల ప్రభావాలు యింకా చాలా ఉన్నాయి:- ప్రభుత్వం మూడు పైసలు పెంచితే, విక్రేత పనిలో పనిగా దానికి అదనంగా మరోపైన చేరుస్తాడు:- దీనిని సాకుగా తీసుకుని మోటారు టాక్సీలవారూ, "ఆటో" రిక్షాలవారూ యివాళ కాకపోతే రేపు ఛార్జీలు పెంచుతారు:- పెట్రోలూ, దాని తోపాటు అవసరమైన తక్కిన నూనెలూ ధర పెరిగాయికదా:- డీసెల్ నూనె ఉపయోగించే రవాణా బస్సులూ, సరుకు రవాణా లారీలూ, క్రమంగా ఛార్జీలు పెంచుతాయి:- రవాణా ఛార్జీలు పెరిగాయికనుక వస్తువుల ధరలు పెరుగుతాయి:- ప్రభుత్వం ఒక దెబ్బవేస్తే వర్తకులుమరోనాలుగు దెబ్బలు వేస్తారు:- ఫలితమేమిటి:- పెట్రోలూ, డీసెల్,- ఇత్యాది పదార్థాల ధరల హెచ్చింపు చివరకు సామాన్యుడిని సైతం హింసిస్తాయి:- యిలాంటి పెంపుదలలు పోలీసు దెబ్బలవలె పైకి కనబడవుకాని లోలోపల విపరీతంగా నొప్పి పెడతాయి:- మరో విషయం:- సాక్షాతూ సర్కారువారి ఖర్చుల సంగతేమిటి:- ప్రభుత్వాలకు లక్షల సంఖ్యలో మోటార్లూ, జీపులూ, లారీలూ, యింకా రకరకాల వాహనాలున్నాయి:- అవి రోజుకు 26 గంటలు తిరుగుతూంటాయి:- అధికార్లు హుటా హుటిగా ఎక్కడికో అలా ప్రయాణం చేస్తూంటారు:- అధికార్లు కాకపోతే వారి కుటుంబాలు, వారి సిబ్బంది:- అసలు ఎవరూ లేకపోయినా సర్కారుజీపులు అహర్నిశలూ సంచారం చేస్తూంటాయి:- ఒకటా, రెండా, లక్షోప లక్షలు:- మన దురదృష్టం కొద్దీ యివాళ మన రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు లేరుగాని, మొన్న జనవరి వరకూ 29 గురు అమాత్యమణులుండేవారుకదా:- వారి మోటారు కార్లకు క్షణం తీరిక ఉండేదా:- ప్రతిరోజూ కొన్ని వందలమైళ్ళు ప్రయాణం చేస్తూండేవి.-29 గురు మంత్రుల పని యివాళ కేవలం ఇద్దరు గవర్నరు సలహాదార్లు చకచకా చేసేస్తున్నారు:- అందుకే, యిలా మరి కొంతకాలం సాగితే, మంత్రులు కేవలం అనవసరమని పూర్తిగా రుజువు అవుతుంది కనుక, ఏదో విధంగా అర్జంటుగా మళ్లీ పదవిలోకి రావాలని రాజకీయ నాయకులు తలక్రిందుల తపస్సు చేస్తున్నారు:- కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించే మొహమాట పెట్టేస్తున్నారు:- రేపో మాపో మంత్రులు కావాలికదా? శ్రీ నరీనవంటి పరిపాలనా దక్షుడిని, సమర్థుడిని, నిజమైన ప్రజాసేవకుడిని, "ప్రజాప్రతినిధులు" ఎంతకాలం ఉండనిస్తారు:- వచ్చే మంత్రి మండలిలో 30మంది మంత్రులుంటారో, 40మంది మంత్రులుంటారో ఎవరు చెప్పగలరు?-40 మోటారుకార్లు, వాటికి "బీకాఫ్" కార్లు: లక్షలాది ప్రభుత్వ వాహనాలకు పెట్రోల్ పీల్చేస్తూంటాయి:-ఉన్నతాధికార్లు మాత్రం తక్కువవారా?ఇంట్లోకి-మాటవరసకు—అర్థకిలో వంకాయలు కావలిస్తే, జీపులో బంట్రోతుల్ని ఎక్కించి అవసరమైతే పక్కనిమైళ్ళు పదిసార్లు పంపిస్తారు,- యీ విధంగా 8పైసల పెంపుదల చివరకు సర్కారు వారికి కోట్ల రూపాయిల అదనపు ఖర్చు తెచ్చిపెడుతుంది:- సర్కారు ఖర్చులు పెరిగాయి కనుక ప్రజలమీద యింకా యింకా పన్నులు వేస్తారు.

ప్రభుత్వానికి ఖర్చులు పెరిగితే, ప్రజల నుండి ముక్కు పిండి, పన్నులు వసూలుచేసి ఆ దాయం పెంచుకుంటుంది:-ధనికులకు ఎలాంటి యిబ్బందీ ఉండదు:-వారి ఆదాయం తామరతంపరవలె పెరుగుతూనే ఉంటుంది:-ఎటొచ్చీ,సామాన్యఅర్భకులూ, పరిమితాదాయాల నడిమితరగతి బడుగులూ,—వాళ్ళ ఖర్చులు పెరిగితే, ఆదాయాన్ని పెంచుకోవడానికి ఏంచెయ్యాలి?-దేవుడిమీద నమ్మకం ఉంటే దేవుడిని ప్రార్థించాలి:-లేదా ఏ స్వాములవారినో, "బాబా" గారినో ఆశ్రయించి తాయెత్తు సంపాదించాలి:-అప్పటికీ ఆదాయం పెరక్కపోతే [ఎలాగా పెరగదు] నోరుమూసుకుని భరించాలి:- దుర్భరంగా ఉంటుందంటారా?-ఉంటుంది మరి, ఓర్చుకోవాలి:-మరో వంద సంవత్సరాలకైనా సోషలిజమ్ రాకపోతుందా?-ఇంతకూ—అధిక ధరల్ని అరికట్టడానికి ప్రజల "చేతిలో చెయ్యేసి" ప్రమాణం చేసిన, చేస్తున్న కాంగ్రెస్ పాలకులు తామే యిలా రోజుకొక పదార్థం ధర పెంచేస్తూ అర్థర్లు జారీ చేస్తున్నారు:-"ధర హెచ్చుట తగ్గుట కొరకే" అని సామెతకదా?-అంచేత ప్రతి వస్తువు ధరా పెంచేస్తున్నారు.850కోట్ల లోటుబడ్జెటుతోదేశంలో నోట్లముమ్మరాన్ని సృష్టిస్తున్నారు,-తమకు చేతనైనంతవరకూ ఆర్థిక రంగాన్ని నానా బీభత్సమూ చేస్తున్నారు:-ధరల్నితగ్గించడానికి వాళ్ళకితోచిన మార్గం యిదొక్కటే -ఇలాంటి పాలకులు మనల్ని వెయ్యేళ్లు

పంటల భీమా పథకం సత్వరం చేపట్టాలని చవాన్ సూచన

సాధారణ భీమా అధికారుల సదస్సుకు ప్రారంభోత్సవం

బొంబాయి జూన్ 9 (పి టి ఐ)

పంటల భీమా పథకానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి దేశవ్యాప్తంగా అమలుచేయవలసినదిగా జాతీయం చేయబడిన సాధారణ భీమా సంస్థలను ఆర్థిక మంత్రి శ్రీ వై బి. చవాన్ విజ్ఞప్తి చేసారు

దేశంలో వ్యవసాయం చాలావరకు పంటలపై ఆధార పడి ఉన్నది ఈ ప్రధాన రంగానికి కొంత సుస్థిరత ఇవ్వదలిస్తే, రైతుల ఆదాయాలకు ఒక భద్రత కల్పించదలిస్తే దేశంలో పంటల భీమా పథకం ప్రవేశ పెట్టడాన్ని గూర్చి మనం ఆలోచించి తీరాలిని శ్రీ చవాన్ అన్నారు

"జాతీయం చేసిన సాధారణ భీమా-స్వీకరించిన సవాళ్ళు" అనే అంశంపై చర్చా గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ చవాన్ ఆ విధంగా అన్నారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల, అధికార్ల సంఘాల అఖిల భారత సమన్వయ సంఘం ఏర్పాటు చేసినవిసదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ చవాన్ అలా అన్నారు బొంబాయి పి సి సి అధ్యక్షులు శ్రీ రంజిత్‌దేశీ అధ్యక్షత వహించారు

జాతీయ చేసిన సాధారణ భీమాకుకొత్త పయోజనం కల్పించాలని శ్రీ చవాన్ అన్నారు.

ఢాకావద్ద ధాలేశ్వరి నదిలో లాంచీ మునగగా పందమంది మృతి

ఢాకా జూన్ 9 (యు ఎన్ ఐ)

నిన్నరాత్రి ఢాకాజిల్లాలోని మున్షీగంజ్ వద్ద ధాలేశ్వరీనదిలో ఒక ప్రయాణీకుల లాంచీ ఎదురుగా వస్తున్న మరోలాంచీతో ఢీకొని మునిగిపోగా అందున్న మూడు వందలమంది ప్రయాణీకులలో నూ వందమంది నదిలో మునిగిపోయినట్లు తెలుస్తున్నది

ఎదురుగావచ్చిన లాంచీకి మాత్రం ప్రమాదమేమీ జరగలేదు

సమాధానికి గురియైన లాంచీ కొద్ది క్షణాలలోనే నదిలో మునిగిపోయింది

ఈ లాంచీ బారీసాల్‌కు ప్రయాణమైవెడుతున్నదనీ, ప్రమాదంలో వందమంది ప్రయాణీకులు నదిలో మునిగిపోగా రెండు వందలమంది మాత్రం ఒడ్డునకు ఈదుకొని వచ్చారనీ తెలుస్తున్నది

పత్రికా సిబ్బంది కనీస వేతనాల నిర్ణయానికై కమిటీ నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 9

జర్నలిస్టులు మినహా పత్రికలలో పని చేసే ఇతర సిబ్బందికి కనీస వేతనాల నిర్ణయానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది ఈ కమిటి సమావేశం ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు హిమాయత్‌నగర్‌లోని డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయంలో జరుగుతుంది.

కనీస వేతనాల చట్టం క్రింద జర్నలిస్టేతర సిబ్బంది కనీస వేతనాల నిర్ణయానికై ఈ కమిటీవారు పత్రికల యజమానులు, వార్తా సంస్థల యజమానులు సిబ్బంది సంఘాల ప్రతినిధుల నివేదికలను సాక్ష్యాలను వాఙ్మూలాలను సేకరిస్తారని ఈ కమిటి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేసారు.

కనీస వేతనం నిర్ణయించడంలో ప్రభుత్వ బాధ్యత

కాన్పూర్‌లో రక్షణమంత్రి వివరణ

కాన్పూర్, జూన్ 9 (యుఎన్ఐ)

అన్ని పరిశ్రమలకు వర్తించే విధంగా జాతీయ స్థాయిలో కనీస వేతనం నిర్ణయించాలని ప్రభుత్వం అనుకుంటున్నప్పటికి ప్రస్తుత ఆర్థిక సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా సాధ్యం కావడం లేదని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ అన్నారు.

సాంకేతికాభివృద్ధి సంస్థ కార్మికసంఘం రజతోత్సవాల సందర్భంగా ప్రసంగిస్తూ అధిక ధరలు, గృహవసతి కొంత గోదుమలోకు వ్యాపారం స్వాధీనం చేసుకోవడం వల్ల ఉత్పన్నమైన సమస్యలు ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నాయని శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాల నేకరణ లక్ష్యం పూర్తయిపోయేట్టు లేనందువల్ల ప్రభుత్వం యీ ఏర్పాటు నిర్ణయించినదని చెప్పారు.

శాంతికాలంలో మిగులు కార్మికులందరికీ ఉపాధి చూపించడానికి చర్యలు గైకొంటున్నామని ఆయన చెప్పారు.

నేడు వైద్యశాఖ డైరెక్టర్ నివాస గృహంవద్ద ధర్నా

హైదరాబాదు, జూన్ 9

నగర కార్మిక సంఘాల మండలి పధాన కార్యదర్శి శ్రీ ఎ రాములు నేడొక ప్రకటన చేసూ వైద్య శాఖ ఉద్యోగుల కోర్కెల విషయంలో వైద్యశాఖ డైరెక్టర్ తీవ్రంగా వ్యవహరిస్తున్నారనీ అందువల్ల గత ఏ ప్రిల్ 28 నుండి నిరాహారదీక్షలు కొనసాగించవలసి వస్తున్నదనీ, ఈ కోర్కెల విషయమై ఆయనతో చర్చించడానికి అవకాశాన్ని ఇవ్వాలని నగర కార్మిక సంఘాల మండలి కోరినప్పటికీ ఆయన అందుకు సుముఖత ప్రకటించ లేదని, అందుచే ఆయన నివాస గృహంవద్ద ఈ నెల 10 నధర్నా చేయ నిశ్చయించుకున్నామని తెలియజేశారు

రేపు వైద్య శాఖ డైరెక్టర్ నివాస గృహంవద్దధర్నాకార్యక్రమంలోపాల్గొనటానికై నగర కార్మిక సంఘాలు తమ ప్రతినిధులను పంపాలని శ్రీ ఎ. రాములు జ్ఞప్తి చేశారు

హోటళ్ల అభివృద్ధికి రుణం

(15 పేజీ తరువాయి)

రూపాయలు ప్రైవేటు రంగంలో పెట్టుబడి పెట్టగలరని భావిస్తున్నారు

అదనంగా 20 వేల హోటల్ గదులు ఏర్పాటు కావడం వల్ల సుమారు 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ, అంతేకాక హోటళ్ళ నిర్మాణ దశలో కొన్ని వేల మందికి ఉపాధి సౌకర్యాలు ఏర్పడుతాయని తెలిపారు.

ఖమ్మం లాడ్జిలో యువతి శవం

ఖమ్మం, జూన్ 9

గత బుధవారంనాడు ఇక్కడ ఒక లాడ్జి గదిలో ఇరవై ఏళ్ల అందమైన యువతి శవం చీర మెడకు చుట్టి ఉన్న స్థితిలో కనిపించింది.

ఆమెపేరు జి విజయ అనీ, కె. వర సింహారావు అను వ్యక్తి ఆమెను సోమవారం నాడు తీసుకొని వచ్చి ఈ లాడ్జిలో దింపాడనీ ఆమెను అక్కడే వదలి మంగళవారం నాడు ఆయన ఎక్కడికో వెళ్ళిపోయాడనీ అదేరోజు రాత్రి ఆమె ఆ లాడ్జిలో పనిచేసే ఇద్దరు కుర్రవాళ్లను వెంటబెట్టుకొని రెండవ ఆట సినిమాకు వెళ్ళినదనీ పోలీసులకథనం

ఆమె సినిమానుండి తిరిగి వస్తున్నప్పుడు పోలీసుల దారిలో ఆమెను ఆపి అనుమానంపై పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లారు. అంతా అక్కడే ఉండాలనీ లాడ్జి యజమానికి ఈ విషయం తెలియగానే ఆయన మర్నాడు ఉదయం 9 గంటలకు పోలీసు స్టేషన్‌కు వచ్చి ఈ యువతిని తిరిగి లాడ్జికి తీసుకొని వచ్చాడనీ తెలిసింది

కాని కొంతసేపు తరువాత అంటే పదిన్నర గంటలకు ఆమె గది తెరచి చూడగా అందులో ఆమె శవం కనిపించింది

శవాన్ని పోస్టుమార్టమ్ చేసారు ఇది హత్యా? ఆత్మహత్యా అనేది అనుమానంగా ఉన్నది పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

యు.పి.లో పోలీస్ కర్మచారి పరిషత్ అధ్యక్షుని అరెస్టు

లక్నో, జూన్ 9 (యుఎన్ఐ)

ప్రభుత్వం నిషేధించిన ఉత్తర ప్రదేశ్ పోలీస్ కర్మచారి పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్ కె బహదూర్‌యాను నిన్న రాత్రి పోలీసులు మొరాదాబాద్‌లో అరెస్టు చేసినట్టు అధికార వర్గాలు తెలియజేశాయి

ఈయన అరెస్టుతో గడిచిన ఉత్తర ప్రదేశ్‌లో పాయుధ పోలీసుల తిరుగుబాటుకు నాయకత్వం వహించిన పోలీస్ కర్మచారి పరిషత్ ప్రముఖ నాయకులందరినీ అరెస్టు చేయడం పూర్తి అయినట్లే

పరిషత్ కార్యదర్శి శ్రీ రామ ఆశీరాయను నిన్న హర్దాయవద్ద పోలీసులు అరెస్టు చేశారు

లంచం పట్టిన వైద్యాధికారి అరెస్టు

విజయవాడ, జూన్ 9 (యుఎన్ఐ)

ఒక గ్రామసునినుండి వంద రూపాయలు లంచం తీసుకోడానికి అంగీకరించాడన్న ఆరోపణపై తీసువరం ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన వైద్యాధికారి డాక్టర్ ఉమాపతిని అవినీతి నిరోధక శాఖవారు అరెస్టు చేసారు

ఆ తర్వాత ఆయనను జామీనుపై విడుదల చేసినట్టు అవినీతి నిరోధక శాఖవారు నేడిక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

కేంద్రం, రాష్ట్రాలలో గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖల ఏర్పాటుకై విజ్ఞప్తి

రాంచి, జూన్ 9 (యు.ఎన్.ఐ)

దేబర్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కేంద్రంలోను, రాష్ట్రాలలోను గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేయాలని అఖిల భారతీయ ఆదివాసీ వికాస పరిషత్ విజ్ఞప్తి చేసినది.

పరిషత్ మహాసభలు ఇక్కడ జరుగుతున్నాయి జనాభా దామాషాలో కేంద్రీ రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలను గిరిజనులకు ప్రత్యేకించాలని మహాసభ కోరింది

గిరిజనులకు ఉద్దేశించిన విద్యా సంక్షేమ నిధులను సక్రమంగా పంపిణీఅయ్యేట్టుగాచూసే నిమిత్తం సమగ్ర సంస్థను ఏర్పాటుచేయాలని మహాసభ కోరినట్టు పరిషత్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ కాలీక్ ఒరాన్ విలేకరులకు వివరించారు.

షెడ్యూల్డు ప్రాంతాల వెలుపల జీవిస్తున్న గిరిజనులకు ఏ విధమైన సౌకర్యాలు లభించడంలేదనీ, హరిజనులకు గిరిజనులకు షెడ్యూలు ప్రాంతాలలో లభించే సౌకర్యాలన్నీ వారి ప్రాంతంలోఉన్నా సమకూర్చాలనీ ఆయన అన్నారు

జనాభా నిష్పత్తిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలలోకూడా గిరిజనులకు ఉద్యోగాలు రిజర్వుచేయాలని మహాసభ కోరినది

గిరిజన ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

గ్రీస్‌లో రాజరికం రద్దుపై ధ్రువీకరణకు జనవాక్య సేకరణ

ఏథెన్స్, జూన్ 9 (ఎపి)

గ్రీస్‌లో అధ్యక్షుని ఎంపికకై సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయనీ, ఆయనకు విస్తృతాధికారాలు ఉంటాయనీ కొత్త ప్రభుత్వం ప్రకటించింది. అధ్యక్షుని పదవీకాలం 7 సంవత్సరాలు అయిన తిరిగి పోటీచేయడానికి వీలులేదు

రాజరికపాలన రద్దుకు ధ్రువీకరణ పొందే నిమిత్తం వచ్చే నెలలో జనవాక్య సేకరణ జరిపిన పిమ్మట పౌర హక్కులను పునరుద్ధరించగలమని కొత్త ప్రభుత్వం వాగ్దానం చేసింది.

చి. తలబ సీలో నాటుసారా రవాణా చేస్తున్న కారు పట్టివేత

హైదరాబాద్, జూన్ 9

18 వందల లీటర్ల నాటుసారాను దొంగతనంగా రవాణా చేస్తున్న ఒక కారును చింతలబ సీ సమీపంలో పోలీసులు పట్టుకొన్నారు. ఈ సందర్భంలో కారు డ్రైవరును, కారులో వున్న మరోఇద్దరిని అరెస్టు చేసి, కేసును నమోదు చేశారు.

రాజకీయాలపై విమర్శ

(1వ పేజీ తరువాయి)

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్యామసుందర రావు నేడు చెప్పారు.

తెలంగాణా ప్రజల ప్రయోజనాలను కాపాడవలసిన ప్రాంతీయ సంఘం అధ్యక్షుడే రాజకీయంగా స్వార్థ ప్రయోజనాలను సాధించుకొనే నిమిత్తం తెలంగాణా ప్రయోజనాలను తుడుపుపెడ్డానికి సిద్ధపడడం పరిహాసంగా ఉందనీ శ్రీ శ్యామసుందరరావు జారీచేసిన ప్రకటనలో విమర్శించారు.

పదాని పదవీకాలం పదవాన్ని అమోదించిన ఆంధ్ర మాతృమండలులలోకొందరు తెలంగాణా కమిటీలనన్నిటినీ రద్దు చేయాలని ఇప్పుడు కోరుతున్నారనీ, వారి అసలు ఉద్దేశం నెరవేరే ద్వారా వెలడుతున్నదని ఆ ప్రకటనలో చెప్పారు

తెలంగాణా ఉద్యోగుల సమస్యలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో మాత్రమే పరిష్కారం కాగలవని తెలంగాణా ఉపాధ్యాయ సంఘం మొదటి నుంచీ దృఢాభిప్రాయంతో ఉన్నదనీ ఆంధ్ర సమైక్యతావాదుల గురించి తమఅనుమానాలు ఇప్పుడు రుజువు అయినాయని ఆయన చెప్పారు

శ్రీ రాజమల్లు ప్రతిపాదనలను తిరస్కరించాలని తెలంగాణా నాయకులందరికి కేంద్ర ప్రభుత్వానికి శ్రీ శ్యామసుందరరావు విజ్ఞప్తి చేశారు

ఆంధ్ర నాయకుల ఒత్తిడి వల్ల తెలంగాణా ఉద్యోగులపై ఏ పథకాన్ని అయినా బలవంతంగా రుద్దబానితే, తెలంగాణా సిబ్బంది సంఘటితంగా నిలచి సవాలును ఎదుర్కోవడం తథ్యమని శ్రీ శ్యామసుందర రావు చెప్పారు

ప్రాంతీయ సంఘానికి రాజమల్లు రాజీనామా చేయాలని సూచన

హైదరాబాద్, జూన్ 9 (యుఎన్ఐ)

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్ష పదవికి శ్రీ రాజమల్లు రాజీనామా చేయాలని ఇంటర్‌నగరాల విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ ఠాకూర్ హృదయనాథ్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు

విద్యార్థి నాయకులు శ్రీయుతులు జి నిరంజన్, రజాహుస్సేన్ అజాద్, మదుసూదనరెడ్డి నందకిశోర్ నేడుసంయుక్తంగా మరొక ప్రకటనచేసు శ్రీ రాజమల్లు సూచించిన పంచసూత్ర పథకం ప్రాంతీయసంఘం తిర్మానానికి పూర్తిగా వ్యతిరేకమనీ అందువల్ల ప్రాంతీయ సంఘం ప్రధాన మాట్లాడటానికి ఆయనకు అర్హతలేదనీ అన్నారు.

నగరంలో నేడు

'కళా సవంతి' ఆధ్వర్యాన సర్లపుంట ఆంధ్ర ప్రాచ్య కళాశాలలో సాయంత్రం 5 గంటలకు కవి సామ్రాట్ విశ్వనాథసత్యనారాయణ గారి "కడిమిచెట్టు" పుస్తక సమీక్షా కార్యక్రమం శ్రీ తంగిరాల అంజనేయ శాస్త్రి అధ్యక్షతన జరుగుతుంది.

* * *

సాయంత్రం 6 గంటలకు కాచిగూడలోని 'మున్నూరు కాపు సమితి గృహం' ఆవరణలో విశ్వహిందూ పరిషత్ వార్షిక సభ జరుగుతుంది దీనికి శ్రీ వై వి. ఆంజనేయులు అధ్యక్షత వహిస్తారు.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ శ్రీ కె అయి ప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

9-6-1973

తెల్ల జొన్నలు	155-00	155-00
పచ్చ	124-00	125-00
పసుపు	400-00	425-00
కందులు	170-00	180-00
ఎర్ర కందులు		
చిన్నవి	150-00	160-00
పెసలు	200-00	235-00
మినుములు	190-00	200-00
శనగలు	172-00	175-00
ఉలవలు	116-00	118-00
బెలము	170-00	215-00
సజ్జలు	110-00	116-00
తెదలు	106-00	107-00
మక్కజొన్నలు	128-00	130-00
మిర్చి	300-00	440-00
చింతపండు	390-00	415-00
ఎల్లిగడ్డ	175-00	235-00
ఉల్లిగడ్డ	60-00	67-00
శనుములు	202-00	204-00
నువ్వులు	330-00	365-00
ఇలాతిపలుకులు		
పెద్దవి	255-00	295-00
ఆముదాలు	248-00	249-00
పెద్ద కందిపప్పు	245-00	250-00
చిన్న కందిపప్పు	210-00	230-00
మినపపప్పు	270-00	276-00
పెసరపప్పు	275-00	306-00
శనగపప్పు	190-00	195-00
సిరిశనగపప్పు	190-00	196-00
ధనియాలు	259-00	275-00

క్రీడా భూమి

ఇండో-జి. డి. ఆర్ స్పోర్ట్స్‌కప్ అధ్వర్యాన క్రీడోత్సవాలు

హైదరాబాద్, జూన్ 9

పసుపతి పంచనోత్సవాల సందర్భంగా ఇండో-జి డి ఆర్ కప్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఈ నెల 20న ఇక్కడ రిలే పరుగు పందాలు, ఇతర వ్యాయామ క్రీడల పోటీలను ఏర్పాటు చేస్తున్నది ఇందులో 8 సంవత్సరాలు, 12 సంవత్సరాలు, 18 సంవత్సరాల బాలబాలికలు, స్త్రీలు, పురుషులు కూడా పాల్గొనవచ్చు.

పోటీలలో పాల్గొనేవారు తమ దరఖాస్తులను శ్రీ ఎం శేఖర్‌రెడ్డి, సీనియర్ ఆఫీసర్ కోర్టు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్, పత్తిమైదాన్, హైదరాబాద్‌కు పంపవచ్చు

పోటీలలో మొదటి మూడు స్థానాలలో నెగ్గినవారికి సర్టిఫికెట్లు ఇస్తారు,

ప్రస్తుతం హైదరాబాద్‌లో శిక్షణపొందుతున్న పలువురు జాతీయ వ్యాయామ క్రీడాకారులు ఈ క్రీడోత్సవాలలో పాల్గొనవచ్చు.

నగరంలోని ప్రాంతాలనుండి ఈ పోటీలలో పాల్గొనేవారు ముందుగా తెలియ పరచితే 50వ తేదీనాడు వారికి ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పించబడతాయి.

* * *

స్టేట్ బ్యాంక్‌పై బెంగుళూరు బ్లూస్ విజయం

బెంగుళూరు, జూన్ 9 (యు.ఎన్.ఐ)

నార్త్ జోన్ చాలెంజర్స్, ఫుట్‌బాల్ పోటీలలో రౌండ్‌లో బెంగుళూరు బ్లూస్‌జట్టు స్టేట్ బ్యాంక్ హైదరాబాద్ జట్టుపై 1-0 గోలుతేడాతో విజయం సాధించింది. ఇన్‌సైడ్ రైట్ ఎ జాన్ ఈ గోలు సాధించాడు.

* * *

ఎ. ఎస్. సి. సెంటర్‌పై కాప్స్ సిగ్నల్స్ గెలుపు

భోపాల్, జూన్ 9 (యు.ఎన్ ఐ)

ఇక్కడి లాల్‌బాగ్ గోల్డుకప్ హాకీ టోర్నమెంట్‌లో ఆలంధర్‌కు చెందిన కాప్స్ సిగ్నల్స్‌జట్టు, మీరట్‌కు చెందిన ఎ ఎస్. సి ని 1-0 గోలుతేడాతో ఓడించింది.

ఒకే రాకెట్‌తో 8 ఉప గ్రహాల ప్రయోగం

మాస్కో, జూన్ 9 (యుఎన్ఐ)

సోవియట్ యూనియన్ ఎనిమిది కాస్మాస్ ఉప గ్రహాలను ఒకే రాకెట్‌తో ప్రయోగించినదని టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించినది.

ఈ ఎనిమిది ఉప గ్రహాలోను అంతరిక్ష పరిశోధనకు శాస్త్రీయ పరికరాలు అమర్చారు

రష్యా ఇంతకుముందు కూడా ఇలా 8 ఉప గ్రహాలను ప్రయోగించినది.

13న గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ తిరుపతి సందర్శన

హైదరాబాద్, జూన్ 9 (పీటిఐ)

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ఈనెల 13న విమానంలో తిరుపతి వెడతారు 17వ తేదీ ఉదయం వరకు దేవస్థానం గెస్ట్‌హౌస్‌లో బసచేసి హైదరాబాదు తిరిగి వస్తారు

సౌదీ అరేబియా రాజు హసన్ ర

ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 10-6-1973

8

క్రిందటివారం తరువాయి

రెండేళ్ళు ఇటువంటి అయోమయమయిన అవస్థలో గడిచిపోయాయి

ఎం. ఎ. పూర్తి చేసింది. శంకర్ బెంగుళూర్ వెళ్ళిపోయాడు.

రిజల్టుకోసం వెయిట్ చేస్తూండడం కాస్త కాలక్షేపం. ఎదురు చూసిన ఫలితాలు వచ్చాయి. ఫస్ట్‌లో పాసయింది

ఆవేళ సాయంకాలం రిజల్టు చూసి ఫోన్‌లో అభినందించి వెంటనే ఇంటికి వచ్చేడు కిషోర్. ఇల్లంతా ఆమె కోసం వెదికేడు. కల్పన కన్పించలేదు. డైనింగ్ టేబిల్ తుడుస్తూ నాయర్ చెప్పేడు పైన ఉన్నారని. గబగబా మెట్లెక్కి కారిడర్ దగ్గిర నిలబడ్డాడు. దీర్ఘంగా ఆలోచిస్తోంది కల్పన నెమ్మదిగా వెళ్ళి కళ్ళు మూసేసి చిలిపిగా.

మృదువుగా విడిపించుకుని అతని కళ్ళలోకి చూసి నవ్వింది.

"కల్పనా! నీకేం కావాలో కోరుకో! నువ్వే దడిగినా అదెలాంటి దయినా ఇచ్చేస్తాను"

"నాకేం కావాలో నాకే తెలియదు ఏమ తగ మంటారు?—"

"అలాకాదు: డియర్, అడిగి తీరాల్సింది": ఊక్కిస్తో..."

"అదగమంటారా? నిజంగానే నా? అడిగెయ్యనా?"

"అబ్బబ్బ! తొందరగా!"—

"అయితే మిస్టర్ కిశోర్‌గారు: పాట పాడాలి మీరు"— "అలాగేం! మిసెస్ కిశోర్ నాట్యమాడితే నాకేం అభ్యంతరం లేదు పాట పాడడానికి"— ఇద్దరికి నవ్వొచ్చింది.

"అల్లరిదానా! ఈసమస్య ఇవాళ తీరదు గాని వెళ్ళి తయారయిరా, ఎక్కడికయినా అలా తిరిగి వద్దాం!"—

కిందకి వచ్చేరిద్దరూ.

పది నిమిషాలో తయారయి వచ్చింది. మొదటిసారి హైదరాబాద్‌కి వచ్చినప్పుడు కిశోర్ తానిచ్చిన చీరకట్టింది

వచ్చి అతని కెదురుగా నిలబడింది.

క్షణం సేపలా రెప్పవేయకుండా ఒకరి నొకరు చూస్తూండి పోయారు.

ఫోన్ మోగింది విసుగ్గా చూసి కదల్లేదు కిశోర్.

ఫోన్ మోగుతూనే ఉంది. భరించలేక "హలో" అన్నాడు

అవతలి స్వరం వింటూనే అతనిముఖం వివర్ణమై పోయింది.

"అలాగే వస్తున్నాను" అంటూ కల్పన దగ్గిరగావస్తూ "సరళ వంట్లో బాగాలేదట డాక్టర్ దగ్గరికి వెళ్ళాలి" అంటూ వెళ్ళిపోయాడు వేగంగా.

కిటికీదగ్గరగా వెళ్ళి నిలబడింది. తల తిరిగి పోతోంది. క్షణక్షణమూ విధి అవహసిస్తోంది.

చీకట్లు వ్యాపించేయి. అలాగే నిలబడి పోయింది.

"కల్పనా! నీకు నేనున్నాను" అనే హృదయం కోసం అన్వేషించింది ఆ అన్వేషణలో అలిసిపోయిన సమయంలో కిశోర్ అలంబన దొరికింది. కాని అది క్షణికం!

దుఃఖం ఆగలేదు శంకర్‌కూడా లేడు కిశోర్ వస్తే ఏ అర్ధరాత్రికో కేకో వస్తాడు అలాచూస్తూ నిరీక్షిస్తూ గతంలోకి వెళ్ళి వస్తూ సాయంసంధ్యలో వృథాగా గడిపేయడమేనా? ఇదేనా జీవితం! క్షణ క్షణమూ అనారోగ్యం పేరిట తన కనుసన్నలలో బందిసున్న సరళమీద కోపంవచ్చింది.

మళ్ళీ టెలిఫోన్ మోగింది.

తీయకండా. మొండిగా నిలబడింది. అవతలివాళ్ళు అంతు తెల్సుకునేలాగా ఉన్నారు అది మ్రోగుతునే ఉంది

"నాయర్"—

"అమ్మా! వెంటనేవచ్చి ఎదురుగా నిలబడ్డాడు"

"ఆఫోన్ తీసి ఇంటో ఎవరూలేరని ఎక్కడికి వెళ్ళారో అసలు తెలియకుండా చెప్పాలి"—

నాయర్ ఫోనందుకుని "అయ్యగారు లేరమ్మా! చిన్నమ్మగారున్నారు ఏమో తెలియదు అలాగే"నంటూ పెట్టేసేడు.

"సరళమ్మగారు అయ్యగారు రాగానే ఫోన్ చేయమన్నారు" అని వెళ్ళిపోయాడు.

ఆమాటలు వినగానే కోపం మరీ ఎక్కువైంది సరళదగ్గిరకూడాలేకుండా ఎక్కడికి వెళ్ళినట్లు! ఆలోచనలకి పిచ్చెక్కి పోయేలాగా ఉంది. ఐందరులో ఒకసారి డాక్టర్ రేఖ స్లీపింగ్‌పిల్స్ రాసిచ్చింది. అవి నాలుగు మింగి, పడుక్కుంటే హాయిగా నిద్ర పోవచ్చనుకుంది

లేచి మొఖం కడుక్కుని ప్రెష్‌గా తయారయి "నాయర్, నేనలా వీధిలోకి వెళ్ళి గంటలో వస్తాను"—అని కాబోలీసుకుని కోటిదాకా వచ్చింది

తన లోకానికి బంగారు పిచికః

కాని తనకితాను బంగారు పంజరంలో చిలకః

కావల్సినవి కొనుక్కుని కారు దగ్గరకి వచ్చేసరికల్లా ఎవరో పదిహేను, పదహారు సంవత్సరాల అబ్బాయి కారులో కూర్చుని ఉన్నాడు

కల్పనని చూడగానే తెల్లబోయాడు.

అక్కురవాడ చూపుల్లో భయం, ఆశ్చర్యం అన్న మేళవించి ఉన్నాయి వెంటనే కారుదిగి.

"అయామ్ సారి! ఇది మా కారనుకున్నాను"—

ఒకటి కల్పన కోసమని, మరొకటి తను తిరిగేందు కని రెండు కార్లున్నాయి కిశోర్‌కి "ఇవాళ నీ కారు కావాలి" అంటూ ఫియెట్ పట్టుకుపోతుంటాడొకొక్కసారి ఈ వేళ కల్పన దగ్గిరున్నది అతని కారు. ఆ అబ్బాయి వెళ్ళిపోకుండా గట్టిగా చెయ్యి పట్టుకుని "నువ్వెవరబ్బాయివి" అంది.

"నందకిశోర్‌గారబ్బాయిని. మాకూ ఇలాంటి కారుంది" అన్నాడు కారుని చూస్తూ.

నవ్వొచ్చింది కల్పనకి "చూడు, ఇది మీకారే!" అంది

"అలేబారే! మా కారులాగా ఉందన్నాను కాని మాదని అన్నానా?"—

"పోనీ ఇది మన కారే అని నేనంటు

(మిగతా 6వ పేజీలో)

దివ్యక్షేత్రరాజము ధర్మపురి

"భూవణ విలాస శ్రీ ధర్మపుర నివాస
దుష్ట సంహార నరసింహ దురిత దూర"
"ధర్మధర; ధర్మపురి ధామ సార్వభౌమ
నారహరీ; భక్తజన కల్ప నాగతల్ప"

అను ధర్మపుర నివాస శేషప్రకవి విరచిత శతకద్వయ హృద్యపద్య పాదములను తెలియని తెలుగువారు తక్కువ. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి మకుట మణులతో వెలసి పాప పంకమును అజ్ఞానాంధకారపటలమును పాఱద్రోలు దివాకర సుధాకరాత్మకములైన ఈ నరసింహ, నరహరి శతకములు శతక వాఙ్మయాంబరమున దేదీప్యమానముగ దీపించుచున్నవి ధర్మపురి భారతావనిలోని అష్టోత్తరశత దివ్యక్షేత్రములలో తెలుగు దేశ మందలి నవ నారసింహ క్షేత్రములలో ప్రసిద్ధ దివ్యక్షేత్రముగ ఖ్యాతి గడించినది ఈ క్షేత్రము కరీనగర (కరీంనగర్) మండల మందనమై జగద్విఖ్యాత అగిత్యాల తాలూకా తాలూకుదై పవిత్ర గోదావరీ తీరమున "దక్షిణకాశి" యనబరగుచు త్రీవేణులలో పుణ్య తీర్థమైనది ఇంకను ఈ క్షేత్రము శ్రీరామచంద్ర ప్రతిష్ఠిత సైకతలింగ ప్రభావ విలసితమై "శివాయ విష్ణు రూపాయ శివ రూపాయ విష్ణవే" యన్నట్లు హరిహర క్షేత్రముగ రూపొందిన పురాణ ప్రసిద్ధి గాంచినది ఈ పురాణ ప్రసిద్ధ క్షేత్రరాజము తురుష్కుల స్వైర విహార సమయమున తారుమారై, తల్లడిల్లక సుప్రతిష్ఠితమై మత సంస్కృతులను నిలుపుకొని, మత సామరస్యమును సాధించుకొని మహోజ్జ్వల శిలాశాసనములు కళాపూర్ణోదయము నవ్య నళిన రామాయణము, చిత్ర భారతముల లోని వర్ణనలు ధర్మపురిస్థాయిని పెంపొందించుచు చారిత్రకాధారములగుచున్నవి ధర్మాత్మకమైన ధర్మపురి అనేకములైన గుడులు బడులతో అలరారుచున్నది ఇది ధర్మపురి నేడు ఇంకను అరుదైన సౌకర్యముల సంపాదించుకొని పుణ్యక్షేత్ర సందర్శనాభిలాషులగు యాత్రికులకు, విద్యార్థులకును సర్వదా స్వాగత మొసంగుచున్నది



సత్యవతి గుడి, ఇసుకసంతరం



దత్తాత్రేయ స్వామి

సంస్కృతాంధ్రకళాశాల

ధర్మపురి అతిప్రాచీన కాలమునుండి ప్రసిద్ధిగాంచిన దివ్యక్షేత్రము. విద్యాకేంద్రము ఈ క్షేత్రమున నాడు ప్రాచీన సంప్రదాయాను సారముగ వేదశాస్త్ర సంగీత సాహిత్యాది విద్యలు స్థానికులే గాక పక్క ప్రాంతములనుండి వచ్చు విద్యార్థులకును బోధింపబడుచుండెడివి పాండిత్యముతోబాటు నేటి విద్యావిధానమునకను వెన రీతిని, తెలుగు సంస్కృత పండితుల కొఱత దీరుటకై ధర్మపురి యందలి పండితులు, ఉపాధ్యాయులు, భాషాభిమానులు క్షమావిపులై ఓరియంటల్ పరీక్షా విధానమున కనుగుణముగ నొక విద్యాసంస్థను స్థాపించవలెనని తలంచిరి. ఈ సంస్థకు శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల అని నామకరణ మొనరించిరి. ఈ కళాశాలకు వేదశాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ గుండి రాజన్నశాస్త్రి గారిచే 1966 విజయ దశమి సుముహూర్తమున ప్రారంభోత్సవము గావింపబడినది.

ఈ విద్యాసంస్థ రాష్ట్రీయ సహకార సంస్థగా రిజిష్టరుచేయబడి, ప్రభుత్వము వారిచే గుర్తింపబడి రాష్ట్రమందలి ప్రాచ్య విద్యాసంస్థలలో నొకటిగా అచిరకాలముననే ప్రతిష్ఠ గడించినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయాదికాలకు పర్యవేక్షణానంతరము విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఈ కళాశాలను విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలగ నంగీకరించుచు ఉత్తర్వు నొసంగిరి.

ఈకళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయములవారి ఎం.ఎస్సు, డిప్ ఓ యల్ (తెలుగు, సంస్కృతములు), డి ఓ యల్ డిగ్రీపరీక్షలకు సంబంధించిన కోర్సులు నిర్వహింపబడుచు ప్రతి సంవత్సరము వంద యేబదినుండి విద్యార్థులకు ఎం. ఏ పరీక్షలో ప్రథమ శ్రేణిలో నుత్తీర్ణులైన, బోధనానుభవముగల పదమంది ప్రిన్సిపాల్ నలుగురు పూర్తికాలపు లెక్చరరు ఐదుగురు పార్టుటైం లెక్చరర్లు. తెలుగు, సంస్కృత హిందీ ఆంగ్లోపన్యాసకులచే విద్యాబోధన గావింపబడుచున్నది 1967 నుండి నేటివరకు ఎంట్రెన్సు మున్నగు పరీక్షలలో పాలొని దాదాపు 500 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైరి ఇట్టి విద్యార్థులు 150 దాక అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జిల్లాలలో తెలుగుపండితులుగా పని చేయుచున్నారు.

భాషాసేవ యొనర్చు ఈసంస్థ భవనము లేక స్థానికశిథిలావస్థలమున నడుపబడుచున్నది. ఇదివరలో మూడు తరగతి గదులకును, కార్యాలయమునకును అరువేల రూపాయల ఖర్చుతో సౌకర్యము సమకూర్చబడినది ప్రస్తుతము మరి మూడు తరగతి గదులు నిర్మించుటకు 1972డిసెంబర్ 15వ తేదీన పోచంపాడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ధర్మపురి) శ్యాంపురి శ్రీ బాబురావు అధ్యక్షతన ఆర్ డి ఓ శ్రీ డి. శ్రీనివాసరావు గారిచే శంకుస్థాపన గావింపబడి నిర్మాణ కార్యక్రమము చేపట్టబడినది పీని నిర్మాణము పూర్తిగావలెనన్న 8,000 రూపాయలు కావలసి యున్నది. మరియు ప్రధాన భవనమునకు కళాశాల కార్యనిర్వాహక సమితి అధ్యక్షులు, స్థానిక గ్రామముఖులు, సహృదయులు అర యెకరం భూమిని దానమొసంగియున్నారు. ఆ భవన నిర్మాణమునకు 4 లక్షల రూపాయలవసరము అందులో మూడవవంతు "కాంట్రిబ్యూషన్" దెల్లించిన కేంద్రప్రభుత్వ విద్యాశాఖవారు మిగతాదన మొసంగుటకు మాట ఇచ్చినారు

ఈ కళాశాలకు ప్రభుత్వము వారు మొదటి రెండు సంవత్సరములలో ఎట్టి గ్రాంటు ఇవ్వకుండుటయే గాక ప్రస్తుతము డిప్ ఓ యల్ కోర్సులకుమాత్రమే టిచింగ్ గ్రాంటు నొసంగుచున్నారు డి ఓ. యల్. కోర్సుకు గ్రాంటు లేక ఇట అధ్యాపకవర్గమునకును, భవన నిర్మాణమునకును, ఆశ ఇబ్బంది కలుగుచున్నది.

భాషాభిమానులు, సహృదయులు దాతలు ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాల చిరస్థాయిగ ఇట్టోడికాలివృద్ధికి సహకరించగలరని కళాశాల కార్యదర్శి శ్రీ డి కిషన్‌రావు ఒక ప్రకటనలో సవినయముగా ప్రార్థించుచున్నారు



శ్రీ లక్ష్మీ నృసింహస్వామి

(గతవారం తరువాయి) అముద్రిత ప్రబంధ పరిశీలన:

భోజప్రశ్నాభ్యుదయము

—గొట్టిముక్కల నరసింహశర్మ

ఇంక కథావృత్తాంతము దిఙ్మాత్రముగా నవలోకింతము ఈ భోజ ప్రశ్నాభ్యుదయము పద్మ పరంపరగా దలంపదగిన సమస్యాసములుగల ప్రబంధము ఇందు పృచ్ఛకుడు భోజమహారాజు, ఉత్తరమీయదగినవాడు అగ్నిభట్టారకుడు అను కుల బ్రాహ్మణుడు సూక్ష్మముగా కథాసారాంశము తెలిసికొందము ఇయ్యది "బుద్ధిః కర్మానుసారిణీ" యను నార్యోక్తి నవనరింకబడ వర్ణింపబడిన ప్రబంధము

"ధర్మవతీపురమును కనకాంగదుడనెడి మహారాజు పరిపాలిస్తుండగా, ఆ రాజపౌరోహితుడు సూరనాథుడనెడి తత్వజ్ఞాని, విద్యాపారంగతుడు. హైమాంగి యను భార్యతో సిరిసంపదలతోతులతూగుతూ జీవిస్తున్నాడు అతని నల్వురు కుమారులు యభీష్టములెరుంగగోరి "చిరంజీవి, మతిమంతుడు, యశస్వంతుడు, సుమతి, యను వారల తిలువపంచుటయు, వారరుదెంచి తమతమ యభీష్టముల తెలుపుటయు, కడపటి వాడగు "సుమతి" యను కుమారుడు తన మహాతరమైన కోర్కెను దెలుపుటయు జరిగినది వెంటనే తనకు తిన్నమైన వాంఛ ప్రకటించిన 'సుమతి'ని యిట్లువెడల నంపుటయు, ఆజ్ఞాబద్ధుడై 'సుమతి తత్వజ్ఞాన'ముగా యిట్లువెడలి కానలనంబులు గడచి, వనారామంబున విశ్రమించుటయు, ఉషోదయవేళలో సూర్యునకు విధిగా యర్ఘ్య పాద్యములనర్పించి నీరుగ్రోలుటయు, జగద్భ్రమండు ప్రత్యక్షమై తత్పలితముగా జిహ్వాగ్రమున వాణి నివసించునటుగాయను గహించి, "బుద్ధిః కర్మానుసారిణీ" యను శ్లోకపాదము స్మరింపుమని తెలిపి యంతర్ధానమగుటయు రచింపబడినది. పూరినాథుడు ఆగ్రహించుటకుకారణము "నల్వురు తలిదండ్రులొండు భువనమోహనుఁడగు వారలతో భోగలాలసతతో జీవించుటయే" కోర్కెయని 'సుమతి' దెల్పుటయే పిదప సుమతి వనాటవులదాటి నవ్యమౌ కిక పురంబును జేరుటయు, యటమంత్రియింటపెంపబడుటయు, జదువినిమిత్తి "బుద్ధిః కర్మానుసారిణీ యని మాటికిమాటికి స్మరించుటయు సర్వవిద్యాపారంగతుడై వంశనదీబాలార్కనృపతి తనూజను వెంట గైకొని" సర్వభూపాలపురము"ను జేరుటయు వివరింపబడినది. పద్మావతి యను వారాకుమారి తన వారుని మిక్కిలి గారవించుచుండెడిది వాణి వరప్రసాదమున నాసుమతి రత్న విద్యా పరీజ్ఞానైపుణ్యము ప్రదర్శించి, మన్నన పొందుటయు మణిమాల్యనగర ప్రజలందరు నతివైభవంబుగా విరాజిల్లుచుండగా, యొకనాడు పద్మావతి కేళీలోలమానసుడై, దేవాలయాంతర్గత కంఠాభరణమును తెచ్చుటకునేగి, వివసర్వముకాటున సుమతి మూర్ఛనొందినాడు.

విరస దేవిపూజకు యర్థనిశాసమయంబున 'పుష్పవల్లరి' యను రాజాస్థాన సంగీత శాస్త్రపారగుని తనూజయేతెంచి. అతిరూపలావణ్యాతిశయంబుగల పురుషునొక్కని భరగ ప్రసాదించుమని వేడుటయు, నంతర్మీనాక్షి ప్రత్యక్షమై యప్రసాదించుటయు జరిగినది సజీవునిజేసి సుమతిని కిరీరూపునిగా జేసి కంఠహారమునొకదానినిచ్చి, యదేశ్చగా గైకొనుమని భర్తను ప్రసాదించినది అత్యంత రమణీయాకారునిపొందియుల్లాసమునందుగా, పొదేంద్రపతి కుమారి రత్నవతి తనకరకు పుష్పవల్లరి రెండు, మూడు రోజులనుండి హారముల తేని కారణము గనుగొని, యావిచ్ఛితకమును కైవసమొనరించుకొనుటయు జరిగినది పిదప కొన్నిరోజులకు కంఠసీమలోని హారము విదిలించగ అపురూపసుందరుడు ప్రత్యక్షమగుటయు, ఆ సుమతితో రత్నావతిగూడి తామకేళీలోలయై విహరించుటయు వర్ణింపబడినది. గాంధర్వ విధిని పరిణయమాడి, తరతో నత్యంత విలాసముగా కాలము గడుపుచుండెను.

కీరముగానే కొంతకాలముండి, యొకనాడు హఠాత్తుగా విడువబడి, తన మునుపటిరూపము ధరించి, సుమతి ప్రధానిగా ధర్మవిదుడను వాణియిల్లు జొచ్చుటయు, భూసురునిగానెరింగి, యాధర్మ విదుండు 'భువనమోహిని' యను తన పుత్రికను యిచ్చి వివాహముగావించుటయు యిట్లుకైతవంబుగా నల్వురు పూర్తొందను బెండ్లియాడి అమేయ పరాక్రమవంతుడై, అఖిలశాస్త్ర పారంగతుడై రాజ్యాధికారియై, తన యభీష్టమునెరవేర్చుకొనిన సుమతి యను భూసుర కుమారుని వృత్తాంతమిట్టు రచింపబడినది

ఇంక యీ ప్రబంధమందలి వర్ణన కల్పనము గావింపబడినది మరొక్కటయు. నతివైభవంబుగా విరాజిల్లుచు లను, సాంఘిక పరిస్థితులనాకింత విదారించుచు

లోజమహారాజు ఉజ్జయిని పురమును రాజధానిగా పరిపాలించుచుండుట విదితమే గదా; ఆ పోలు వర్ణన పిట్టున్నది

సీ॥ శ్రీతజనోత్కుక జయశ్రీ వరాయాధిచే
బురజిలుచు వైకుంఠపురమనంగ
నత్యంతమును రాజహంసోదయంబై
విరాజిల్లు బ్రహ్మపురమనంగ,
విబుధరాజ సభాభివృద్ధిచే గనుపట్టు
భువి నమరావతి పురమనంగ,
ధన సమృద్ధినిధానస్థమగుచు విరం
బించు నలంకారపురమనంగ
ప్రబలే చతురంగవాహినీ బంధురంబు
నర్కభాసుర రత్న సౌధాంతరంబు,
భూరమారమణీ పదాంబురుహ హేమ,
నూపురంబగు నుజ్జయినీ పురంబు"

ఉత్తుంగములైన కోటగోడలతో, వేల్పుగొందను దలపించుచు, నిఖిలోర్వి గణంబులు వజ్రహారములా యనునట్లున్న తములైన పురావరణకుడ్యములు చుట్టు కందకములు జలభరితంబై పగతురకు ముట్టడి కళకళ్ళంబై సైన్య సమేతంబై విరాజిల్లుచుండెనని వర్ణితమైనది,

కవి చాతుర్వర్ణవర్ణనము గావించాడు బ్రాహ్మణులు పశ్చాత్ శివ స్వరూపులుగా, సన్మార్గ, సరస, శక్తి ధురీణులుగా, బుధులుగా వర్ణింపబడినారు,

క్షత్రియులగూర్చి "పరశురామునికంటె మించిన పరాక్రమవంతులుగా అతిశయింకిని వర్ణన చేసాడు

వైశ్యులగూర్చి తెలుపుతూ.

"నవనిధులు గల్గికిన్నర నాథునైన
లక్ష్యపెట్టని శిరుల్ మెలగుదగున వార్య
చాతుర్యమతులు సౌందర్యయుతులు,
నార్యజనులు బకాశితు రప్పురమున"

అలకాధిపతియగు కుబేరుని మించిన సిరిసంపదలతో దులదూగెడి, వారని వారి వాణిజ్య నైపుణ్యమును వర్ణించాడు పిమ్మట యాపురిసింగల త్రిలోచన, ము మనోజ్ఞ వలతెనీయల నూనియలు, పలమ్ములు గుడమ్ములు
పుప్పొరుల పేరఁబొల్చు కొల్చు,
కొమ్మి చుడాకుల కొత్త పుటంబులా
దిగగల వసువుల తీవియిండ్ల
మడిగెలలోనించి మఱయానిలుండను
దళవాయివీన పూవిలుతుసావ
కారశృంగారకామినీ కీరశారి
కాపిక భమర ప్రముఖ ప్రసిద్ధ
జనులుగొననమ్మ బేరములో సఱవసంత
పేటలనబొల్చు వనములవ్వీటిచుట్టు"

"ముత్యములు, కెంపులు, మణులు, లీసియలు, ఫలములు గుడములు, కొత్తపుటంబు లాదిగాగల వసువుల తీవియిండ్లను

(మిగతా 6వ పేజీలో)



RUSH! Special Offer valid till 30th June 1973

FREE!
2 LP RECORDS
worth about Rs. 80



Buy
HMV SAFARI,
the ideal gift—
India's only portable
Transistor Radiogram and
choose any two free LPs!
His Master's Voice

అధికార డీలర్లు:- హైదరాబాద్-బెమ్ (ఎస్) ట్యూన్ జి పి ఓ. ఎదుట అబిడ్ రోడ్, జీకేమ్యూజిక్స్, అబిడ్ రోడ్ గుడ్ సూడియోస్ సౌండ్ అండ్ మ్యూజిక్ లేడీ హైదరీ క్లబ్ ఎదుట బషీర్‌బాగ్ జనరల్ మ్యూజికల్ మార్ట్ మొజంజాహి మార్కెట్, కాశీదాస్ రేడియోస్, సుల్తాన్‌బజార్ సికిందరాబాద్- రాధికా రాష్ట్రపతిరోడ్, కాశీదాస్ జి. పురోహిత్ రాష్ట్రపతిరోడ్ వరంగల్-రాజా ఎలక్ట్రానిక్స్ జె. పి. రోడ్ నిజామాబాద్- రేడియో సెంటర్, స్టేషన్‌రోడ్ తాజీ రేడియో అండ్ అప్లియన్సెస్ కుమార్‌గల్లి ఖమ్మం- వెంకటేశ్ రేడియో అండ్ ఫర్నిచర్ వర్క్స్, గాంధీ చౌక్ కృష్ణా ఏజన్సీస్, గాంధీ చౌక్.

అధికార డీలర్ల నుండి మా తమే కొనండి.
అన్ని టాప్ హిట్ రికార్డులు లభ్యమవుతాయి.



10-6-1973 నుండి 16-6-1973 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి, ఎం.ఎ., ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, 1-9-1118/2
దయానందనగర్ విద్యానగర్, హైదరాబాద్-44

గ్రహస్థితి

శని 14వరకు రవి వృషభంలో
14 నుండి రవి, బుధ, శుక్ర
కేతువులు మిథునంలో;
రాహువు ధనుస్సులో;
గురుడు మకరంలో:
11 వరకు కుజుడు కుంభంలో;
తర్వాత మీనంలో:
చంద్రుడు కన్య, తుల, వృశ్చిక, ధనుస్సుల్లో

మేషం

(అశ్వని, భరణి; కృత్తిక 1:
ఏప్రిల్ 15 నుండి మే 14 వరకు)

ఒకవైపునుండి ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నా మరోవైపునుండి ఏదో రీతిగా మీ కవసరమైన డబ్బు మీ చేతికి అందుతూ ఉండటంవల్ల మీరు ప్రత్యేకమైన ఇబ్బందులేమీ ఎదుర్కొనవలసిన అవసరం ఉండదు ఈవారంలో మీరు తలపెట్టుకున్న పనులు కొంచె ఆలస్యంగానైనా తప్పక విజయవంతం అవుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి నిరుద్యోగులుగా ఉన్నవారు త్వరలో ఏదో ఉద్యోగంలో స్థిరపడే అవకాశం ఉంది వృత్తులు, వ్యాపారాలు క్రమక్రమాభివృద్ధిని సాధించగల్గుతాయి మీ కుటుంబ పరిస్థితులు మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలవిగానే ఉంటాయి మంగళ, బుధ వారాలలో మీకేవైనా శుభవార్త లందే వీలున్నది. కోర్టుకు సంబంధించిన వివాదాలతోనూ మీకు అనుకూలమైన ఫలితాలే లభిస్తాయి

వృషభం

(కృత్తిక, 2,3,4, రోహిణి,మృగశిర 1,2, తే 15నుండి జూన్ 14వరకు)

మీ ఆర్థికస్థితి ఈవారంలో మీకెంతో సంతృప్తినీయగల్గుతుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా అధికమైన మొత్తాలలో డబ్బుఅందుతూనే ఉంటుంది ఖర్చులు కూడా అంతగా హెచ్చుగా లేనందునవల్ల మీరీవారంలో తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారని చెప్పవచ్చు. సాహిత్యకళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు ఏర్పడుతుంది విందులలో వివాదాలలో పాల్గొంటారు నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. ఉద్యోగులకు వారమధ్యంలో ఉన్నతాధికార ప్రాప్తి కూడవచ్చును నిరుద్యోగులు కూడా ఏదోఒక ఉద్యోగంలోనో. వృత్తిలోనో స్థిరపడే సూచనలున్నాయి వృత్తులూ వ్యాపారాలు విశేషమైన అభివృద్ధి సాధించగల్గుతాయి కోర్టుకు సంబంధించిన విషయాలు విజయవంతంగా పరిష్కారం అవుతాయి. మీ కుటుంబ పరిస్థితులు మీకెంతో ఆనందాన్ని చేకూర్చేవిగా ఉంటాయి ప్రయాణాలు లాభిస్తాయి

మిథునం

(మృగశిర 3,4 ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 నుండి జూలై 14 వరకు)

మీవృత్తి వ్యాపారాల్లో నూతనమైన మార్పులకు అభివృద్ధికి అవకాశాలు ఏర్పడుతాయి. ఇంతకాలమూ గడ్డుగా ఉన్న సమస్యలు కొన్నింటికి పరిష్కార మార్గాలు ఏర్పడగలవు. మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మీ మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై చేసే ప్రయత్నాలు సుమారు నెలలోగా ఫలించే అవకాశం ఉంది మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది. బుధ గురు వారాలలో మీ చేతికి కొంత డబ్బు అందుతుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉన్నందున మీరేమీ నిలువచేసుకొనే అవకాశం ఉండదు మీ కుటుంబ పరిస్థితులు మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేసేవిగానే ఉంటాయి. మీ పిల్లలతో సంబంధించిన కార్యక్రమాలపాలు మిమ్మల్ని ఎక్కువగా ఆకర్షిస్తాయి శుక్ర శని వారాలలో మీకేవైనా శుభవార్త లందవచ్చు.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి ఆశ్లేష జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు):-

ప్రయాణంచేసేటప్పుడు మీరు చాలా జాగ్రత్తతో మెలగటం అవసరం జేబుదొంగలవల్ల మీకు ధననష్టం కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించండి బాహ్యాలు నడవడంలో ఏ మాత్రమూ తొందరపాటు పనికిరాదు మీరీ వారంలో ఏ ముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని శుక్ర శని వారాలలో నిర్వహించే ప్రయత్నం చేయడం మంచిది మిగతా రోజులలో మీరు ఎంతగా కృషిచేసిన వృతిరేక ఫలితాలే ఎదురౌతాయి మీ వృత్తివ్యాపారాలు యథారీతిగానే సాగిపోతూఉంటాయి ఉద్యోగాలలో ఉన్నవారు తమ పైఅధికారుల మెప్పును పొందడానికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలో మీకు సామాన్యమైన తృప్తినిమాత్రమే అందజేయగల్గుతుంది. మంగళ బుధవారాలలో మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపంకలుగకుండా తగుముందుజాగ్రత్తలు తీసుకొనడం అవసరం

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14వరకు

సోమమంగళవారాలలో మీరు తలపెట్టుకున్న ప్రయాణాలువిజయవంతం కాగలవు మీ ఆర్థిక స్థితి ఇకపై తప్పక మెరుగు అవుతుందని చెప్పవచ్చు ఎంతో కాలంగా వసూలుకాకుండా ఉన్నబాకీలు ఇప్పుడు మీ ప్రయత్నం అంతగాలేకుండానే వసూలు అవుతాయి వృతి వ్యాపారాలు అభివృద్ధికరమైన మార్పులు జరుగుతాయి నిరుద్యోగులుగాఉన్నవారు త్వరలో ఏదో వృత్తిలో స్థిరపడగల్గుతారని నిశ్చయంగా చెప్పవచ్చు ఉద్యోగాలలో ఉన్నవారికి ఉన్నతాధికారాలు లభించే అవకాశంకూడా ఉన్నది సాహిత్య కళా రంగాలలో మీపలుకుబడి హెచ్చుతుంది నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. విందులు వినోదాలలో పాల్గొంటారు మీ కుటుంబ పరిస్థితులు మీకంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతాయి వివాహాది శుభకార్యప్రయత్నాలు నేరవేరుతాయి.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1,2, సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 14వరకు)

ఉద్యోగాలలో ఉన్నతాధికారాలకై చేస్తున్న ప్రయత్నాలు త్వరలో విజయవంతం కాగలవీలున్నది కాని మీరీవిషయంలో నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది. మీరు చేసే ప్రయత్నాలన్నింటిలోనూ మీ మిత్రుల సహకారం లభిస్తుంది. మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్ని అందజేయగలదిగానే ఉంటుంది. అయితే బుధగురువారాలలో మీ పిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించవలసి యుంటుంది మీ ఆర్థికస్థితి మీకు తప్పక సంతృప్తినీయగల్గుతుంది ఖర్చులు హెచ్చుగానే ఉన్న అంతకు మించిన ఆదాయం లభిస్తూ ఉండటంవల్ల మీ కేమీ ఇబ్బంది అనిపించదు పైపెచ్చు మీరు ఏ కొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనగల అవకాశం ఏర్పడుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, సెటిల్మెంట్లు మీకుఅనుకూల ఫలితాలనే లభింపజేస్తాయి.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3 అక్టోబరు 15 నుండి నవంబరు 14 వరకు)

సోమ మంగళవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలలో కొన్ని మాత్రమే విజయవంతం కాగలవీలున్నది. మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది. ప్రయాణాలు చేసేటప్పుడు మీరు జేబుదొంగలపట్ల అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మీకుటుంబ వాతావరణము మీకు మనశ్శాంతిని చేకూర్చగలదిగానే ఉంటుంది. కాని మీ పిల్లల ఆరోగ్యం విషయంలో మాత్రం శ్రద్ధ అవసరం మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకుసంతృప్తినీయగలదిగానే ఉంటుంది చేతికిఏదోరీతిగా డబ్బు అందుతూనేఉన్నా ఖర్చులు చాలా ఎక్కువగా ఉన్నందున మీరేమీ నిలువచేసుకొనే వీలుండకపోవచ్చు. వృత్తులూ, వ్యాపారము యథారీతిగా సాగిపోతూనేఉంటాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై ప్రయత్నించడానికి ఇది అనువైనసమయం కాదు. పైఅధికారులవల్ల మాటదాటకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తగా మెలగటం అవసరం.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 నుండి డిసెంబరు 14 వరకు)

మీ ఆర్థికస్థితి మీకు సంతృప్తినీయగల్గుతుందనే చెప్పవచ్చు ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగానే ఉన్నప్పటికీ అంతకుమించి ఆదాయం ఉండటంవల్ల మీ నిలవలు ఏ కొంతయినా వృద్ధిచెందుతాయి మీరివారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు వాయిదాపడే సూచనలున్నాయి. మీ వయస్సులో మీకు తోడ్పడవలసిన మిత్రులు ప్రస్తుతంలో మీకు అందుబాటులో లేకపోవచ్చు మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతిని చేకూర్చగలదిగానే ఉంటుంది వివాహాది శుభకార్య ప్రయత్నాలు జరుగుతాయి విద్య సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు ఉద్యోగస్తులు తమ ఉన్నతాధికారుల మెప్పు సాధించుకొనటానికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది వృత్తులలో. వ్యాపారంలో ఏవో చిక్కు పరిస్థితులు ఏర్పడి అటుఇటు అవే తొలగిపోయే సూచనలున్నాయి

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1; డిసెంబరు 15 నుండి జనవరి 13 వరకు)

సోమ మంగళవారాలలో మీరు తలపెట్టున్న ప్రయాణాలు కొంత ప్రయాసకల్గించినా మీరు ఆశించిన ప్రయోజనాలను సాధించి పెట్టగల్గుతాయి. ప్రస్తుతంలో మీరు ఏ విషయంలోనూ ఇతరులపై ఆధారపడి ప్రయోజనం ఉండదు తాత్కాలికంగా కొన్ని అవరోధాలు ఎదురౌతున్నా మీరు ధైర్యంతో ముందుకు సాగిపోవటం అవసరం. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేసుంది మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో మీరు శ్రద్ధ వహించవలసి యుంటుంది మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగానే మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది ఆదాయానికి సరిపడే ఖర్చు ఎదురుచూస్తూ ఉంటంవల్ల మీరు ఏ మాత్రమూ నిలువ చేసుకొనే వీలుండదు. కోర్టు విషయాలు అనుకూల ఫలితాన్నే ఇస్తాయిస్పెక్యులేషన్ లాభదాయకం కాకపోవు

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14 నుండి ఫిబ్రవరి 14 వరకు)

నిరుద్యోగులు త్వరలో ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడే సూచనలున్నాయి మీరీ విషయంలో చేసే ప్రయత్నాలకు ఉన్నతస్థాయిగల మీమిత్రుల సహాయసహకారాలు తోడుకూడుతాయి గత లో మీరు ఎదుర్కొన్న సమస్యలు క్రమంగా పరిష్కార మార్గం ఎర్పడుతుంది మీఆర్థికస్థితికూడా క్రమంగా మీకు సంతృప్తినీయగల్గుతుంది ఇతరుల నుండి రావలసిన డబ్బు పెద్ద ప్రయత్నం లేకుండానే మీచేతికి అందుతుంది వృత్తులూ వ్యాపారాలూ త్వరితగతిన అభివృద్ధి సాధించగల్గుతాయి మీకుటుంబ పరిస్థితులు మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలవిగానే ఉంటాయి శుక్ర శని వారాలలో మీ బంధువర్గంతో తగాదాలు రాకుండా జాగ్రత్తపడటం అవసరం స్పెక్యులేషన్ ఏకొంతయినా ప్రయోజనకరం కావచ్చు కోర్టుకు సంబంధించిన విషయాలలో రాజీ పద్ధతిని అనుసరించడమే ఉచితం.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 ఫిబ్రవరి 15నుండి మార్చి 14వరకు)

మీ వ్యాపారంలోనూ వృత్తులలోనూ కలవని తలంపుగా ఏదోచిక్కు పరిస్థితులు ఏర్పడవచ్చు కాని ఆత్మస్థైర్యంతో వ్యవహరించగలిగితే మీ సమస్యలు పరిష్కారం అయిపోతాయి ఏవిషయంలోనూ మీరు ఇతరుపై ఆధారపడి ప్రయోజనం ఉండదు మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి ఉంటుంది మీ కుటుంబ పరిస్థితులు మీకు సామాన్యమైన తృప్తినిమాత్రమే అందజేయగల్గుతాయి సోమ మంగళ వారాలలో మీరు మీ పిల్లల ఆరోగ్యంలో లోపం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం మీ రవారంలో తలపెట్టుకున్న ప్రయాణాలు వాయిదా వేయడమే మంచిది. మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేసుంది చివరి సమయం వరకూ మీకు అవసరమైన

(మిగతా 7వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్. టి. యు.
స్కీము నెం. 92/73

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315వ రూలు)

సమర్థవంతమైన మితవ్యయముతో కూడుకొన్న కోఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకం తయారుచేయు ప్రయత్నములో నున్నదిగాన ప్రజల ప్రయోజనముల కొరకు షెడ్యూలు 1లో తెలియపరచినట్టు ఏరియా/రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడిపించేందుకు కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువ నీయబడిన షెడ్యూలు 2లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని తయారుచేసినది అది ప్రజలకు తెలియపర్చుటకు మోటారు వాహనాల చట్టం 1939 యొక్క 68-సి సెక్షన్ క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురింపబడినది.

షెడ్యూల్ I

1. ప్రతిపాదించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేదా రూటు	హైదరాబాద్-గౌనకొండ

షెడ్యూల్ II

1	రూటు (బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషనులు మరియు రూటు పొడవు	హైదరాబాద్-గౌనకొండ వయా గడ్డి అన్నారం, మూసారాంబాగ్, పాపయ్యగూడ, మాసావం, పోచంపల్లి (56 కి మీ)
2.	పట్టణ సర్వీసులు లేక మొఫిసిల్ సర్వీసులు మొఫిసిల్ సర్వీస్ అయితే ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా?	స్టేజి క్యారేజి మొఫిసిల్ సర్వీసు మామూలు
3	పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులుగా గాని మినహాయింపుతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోనూ నడపదలచిన వాహనముల సంఖ్య ఎ) బైపు బి) సీటింగ్ కెపాసిటి	దిగువ తెలియపరచవలసిన మేరకు ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో ఒకబస్సు నడుపుటకు ఉద్దేశింపబడినది సెలూన్ 50 నుండి 54 సీటింగ్ కెపాసిటి
4	పూర్తిగాలేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులుగా మినహాయింపులో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోనూ నడపదలచిన ట్రిప్పుల సంఖ్య	దిగువ తెలియపర్చబడిన మేరకుతప్ప ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులో మూడు రౌండు ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది.
5.	వాహనములు నడపుటకు ఉద్దేశించిన వేళలు	టెమింగ్ జాబితా ఇతపర్చబడినది.
6.	ప్రత్యేక సందర్భాలలో సమకూర్చడానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులోవుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య	షెడ్యూలు సర్వీసులో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును
7.	వాహనాలకు హౌసింగ్ నిర్వహణ మరియు మరమ్మతులకు చేయదలచిన ఏర్పాటు.	ప్రస్తుతంఉన్న మరియు నిర్మాణానికి ఉద్దేశింపబడిన ఎపిఎస్ ఆర్‌టిసి డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మతు సౌకర్యాలను సమకూరుస్తాయి.
8.	ప్రయాణీకుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా ముఖ్యమైన ప్రదేశాలలో వేసవి కాలంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినది.
9	రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ పటములను ప్రదర్శించ సంకల్పించిన స్థాంతులు మరియు హాల్టులకు చేయదలచిన ఏర్పాట్లు	బస్సు స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలవద్ద టైంటేబుల్ బోర్డులు ప్రదర్శింపబడతాయి.
10	ప్రయాణీకులు అదనంగా సొమ్ము గిని తీసుకువెళ్ళడానికి అనుమతించ సంకల్పించబడినదా?	ప్రయాణీకులు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా బార్తాపతికల పార్శిళ్ళ వ్యక్తులు వెంటరాని పార్శిళ్ళ మరియు పోస్టల్ మెయిల్ సంచులు అనుమతింపబడతాయి.
11	రాష్ట్ర రవాణాసంస్థ నమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా	

—

[సం] ఎమ్. ఆర్. బాజి
పదవి: జనరల్ మేనేజరు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ అండర్ టేకింగ్)

మూసీరాబాదు
హైదరాబాద్-20
9-5-1973.

స్కీమ్ నెం. 92/73కు అనుబంధం

హైదరాబాద్‌నుండి గౌనకొండ (వయా) గడ్డి అన్నారం, పాసమళ్ళ, అర్జీనగర్, పోచంపల్లి.

		గం.వి.	గం.వి.	గం.వి.
గౌనకొండ	బ	6-30	11-00	16-30
పోచంపల్లి	బ	6-40	11-10	16-40
అర్జీనగర్	చే	6-50	11-20	16-50
	బ	6-55	11-25	16-55
హైదరాబాద్	చే	8-20	12-50	18-20
	బ	8-40	14-10	18-40
అర్జీనగర్	చే	10-05	15-35	20-05
	బ	10-10	15-40	20-10
పోచంపల్లి	బ	10-20	15-50	20-20
గౌనకొండ	చే	10-30	16-00	20-30

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్. టి. యు.
(స్కీము నం. 91/73)

[ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు]

సమర్థవంతమైన యుక్తమైన మితవ్యయముతో కూడుకున్న కోఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకం తయారు చేయు ప్రయత్నములో వున్నది. గాన ప్రజల ప్రయోజనముల కొరకు షెడ్యూలు I లో తెలియపరచినట్టు ఏరియా/రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడిపించుటకు కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు అందుచేత ఈ అవసరము కొరకై దిగువ నీయబడిన షెడ్యూలు II లో తెలియపరచబడినటు రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది అది ప్రజలకు తెలియపరచుటకు మోటారు వాహనముల చట్టము 1939 యొక్క 68-సి సెక్షన్ క్రింద కోరబడిన విధముగా ఇక్కడ ప్రచురింపబడినది.

షెడ్యూల్ 1

1. ప్రతిపాదించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేదా రూటు	(1) తాండూరు-హైదరాబాద్ (2) తాండూరు-వికారాబాద్

షెడ్యూల్ 2

1	రూటు బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు	(1) తాండూరు - హైదరాబాద్ వయా మంబాపూర్, దౌదూర్, వికారాబాద్ (128) కి.మీ (2) తాండూరు-వికారాబాద్ వయా మంబాపూర్, దౌదూర్ (47 కి. మీ
2	పట్టణ సర్వీసులా లేక మఫిసిల్ సర్వీసులా మఫిసిల్ అయితే ఆర్డినరీ సర్వీసా ఎక్స్‌ప్రెస్ సర్వీసా	స్టేజి క్యారేజి సర్వీసు మఫిసిల్ సర్వీస్ ఆరినరీ
3	పూర్తిగా లేదా పాక్షికంగా లేదా ఇతరత్రా ఇతర వ్యక్తుల మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిరూటులోను నడుపదలచిన స్టేజి క్యారేజి సంఖ్య ఎ) బైపు బి) సీటింగ్ కెపాసిటి	ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో రెండు బస్సుల నడపుటకు ఉద్దేశించబడినది. సెలూను 50 నుంచి 54 సీటింగ్ కెపాసిటి
4.	పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదాఇతరత్రా ఇతరవ్యక్తుల మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోనూ నడపదలచిన ట్రిప్పుల సంఖ్య	ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో దిగువతెల్పిన రెండు ట్రిప్పుల నడుపుటకు సంకల్పించబడినది (1) తాండూరు-హైదరాబాద్ రెండు రౌండ్ ట్రిప్పులు (2) తాండూరు-వికారాబాద్ రెండు రౌండ్ ట్రిప్పులు
5.	వాహనములు నడుపుటకు ఉద్దేశించిన వేళలు	టెమింగ్ ప్రకటన ఇతపరచబడినది
6	ప్రత్యేక సందర్భాల సమకూర్చడానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులోవుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య	షెడ్యూలు సర్వీసులో నిర్వహించుటకు కావలసిన మొత్తము వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును
7.	వాహనాలకు హౌసింగ్ నిర్వహణ మరియు మరమ్మతులకు చేయదలచిన ఏర్పాటు.	ప్రస్తుతం ఉన్న మరియు నిర్మాణానికి ఉద్దేశింపబడిన ఎ. పి ఎస్. ఆర్. టి. సి డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మతు సౌకర్యాలు సమకూరుస్తాయి.
8.	ప్రయాణీకుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అదనంగా ముఖ్యమైన ప్రదేశాలలో వేసవి కాలంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినది.
9	రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ పటములను ప్రదర్శించ సంకల్పించిన స్థాంతులు మరియు హాల్టులకు చేయదలచిన ఏర్పాట్లు.	బస్సు స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలవద్ద టైంటేబుల్ బోర్డులు ప్రదర్శింపబడతాయి.
10.	ప్రయాణీకులు అదనంగా సొమ్ము గిని తీసుకువెళ్ళడానికి అనుమతించ సంకల్పించబడినదా.	ప్రయాణీకులు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా బార్తాపతికల పార్శిళ్ళ వ్యక్తులు వెంటరాని పార్శిళ్ళ మరియు పోస్టల్ మెయిల్ సంచులు అనుమతింపబడతాయి.
11.	రాష్ట్ర రవాణాసంస్థ నమర్పించాలని అభిలషించే ఏ ఇతరసమాచారమైనా	

—

[సం] ఎమ్. ఆర్. బాజి
పదవి జనరల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ)

మూసీరాబాదు,
హైదరాబాదు-20
తేది: 9-5-1973

స్కీము నెం. 91/73 కు అనుబంధం

హైదరాబాద్ నుండి తాండూరు (వయా)
మన్నెగూడ, వికారాబాద్, ధారూర్

		గ. వి.	గ. వి.	గ. వి.	గ. వి.
తాండూరు	బ	6-00	16-00	18-30	17-30
మంబాపూర్	చే	6-20	16-20	18-50	17-50
	బ	6-25	16-25	18-55	17-55
దౌదూర్ ఆర్. ఎస్.	చే	6-55	16-55	14-25	18-25
	బ	7-00	17-00	14-30	18-30
వికారాబాద్	చే	7-40	17-40	15-10	19-10
	బ	7-50	17-50		
మన్నెగూడ	చే	8-05	18-05		
	బ	8-10	18-10		
హైదరాబాద్	చే	10-00	20-00		
	బ	10-30	6-00		
మన్నెగూడ	చే	12-20	7-50		
	బ	12-25	7-55		
వికారాబాద్	చే	12-40	8-10		
	బ	12-50	8-20	15-30	19-30
ధారూర్ ఆర్. ఎస్.	చే	13-30	9-00	16-10	20-10
	బ	13-35	9-05	16-15	20-15
మంబాపూర్	చే	14-05	9-35	16-45	20-45
	బ	14-10	9-40	16-50	20-50
తాండూరు	చే	14-30	10-00	17-10	21-10

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్. టి. యు.
స్కీము నెం: 90/73

[ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315వ రూలు]

సమర్థవంతమైన యుక్తమైన మితవ్యయముతో కూడుకున్న కోఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసును నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకం తయారు చేయు ప్రయత్నములో వున్నది గాని ప్రజల ప్రయోజనములకొరకు షెడ్యూలు I లో తెలియపరచినట్టి ఏరియా/రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకు కార్పొరేషన్ అభిప్రాయపడుచున్నది.

మరియు అందుచేత ఈఅవసరము కొరకై దిగువనీయబడిన షెడ్యూలు II లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది అది ప్రజలకు తెలియపర్చుటకు మోటారు వాహనముల చట్టం 1939 యొక్క 68-సి సెక్షన్ దిగువ కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురింపబడినది

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేదా రూటు	మహబూబ్‌నగర్-కొల్లాపూర్

షెడ్యూలు II

1.	రూటు (బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్‌మధ్యగల ముఖ్యమైనస్టేషను మరియు రూటుపొడవు)	మహబూబ్‌నగర్-కొల్లాపూర్ వయా బూత్‌పూర్ బిజినాపల్లి నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి (107 కి మీ
2	పట్టణసర్వీసా. లేకమఫిసిల్‌సర్వీసా, మఫిసిల్ సర్వీసు అయితే, ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా?	స్టేజి క్యారేజి-మఫిసిల్ సర్వీస్. మామూలు
3.	పూర్తిగా లేదా పాక్షికంగా లేదా ఇతరత్రా వ్యక్తుల మినహాయింపులో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోనూ నడపదలచిన స్టేజి క్యారేజి సంఖ్య. (ఎ) సలూన (బి) సీటింగ్ కెపాసిటి	దిగువ తెలియపర్చబడిన మేరకు ఇతర వ్యక్తులు పూర్తిగా మినహాయింపులతో మూడు బస్సులు నడుపుటకు సంకల్పించబడినది. సెలూన్ 50 నుండి 54 సీటింగ్ వరకు కెపాసిటి
4,	పూర్త

కల్పన

(శిష్ట పేజీ తరువాయి)

న్నాను కదా?"— చిత్రంగా చూసేడు

"రవి!" అంది మృదువుగా —అదిరిపడి చూసేడు

"నే నెవరో మీకు తెలుసా? స్టీల్ మీరెవరో నాకు తెలియదు!"— భయంగా అన్నాడు.

"కల్పనా ఆంటి అని మీ నాన్నగారు అనలేదా?" నేనే కల్పనని—

"కల్పనా ఆంటీ! ఆశ్చర్యంగా మూడేడు ఎన్నోసార్లు శంకర్ బాబాయి మీ ఇంటికి తీసుకొనిపోనంటే అమ్మ కొప్పుడింది. మీరసలెం బాగుండరని కదబారని అన్నీ అబద్ధాలే చెప్పింది కాని మీరు" అంటూ ఆగిపోయాడు

"ఊ! చెప్పు ఆగిపోయావేం?"—

"మీరు అచ్చంగా అమ్మలాగానే ఉన్నారు"—

అమ్మలాగానే ఉన్నారు. ఈ మాటకి కల్పన హృదయం పులకించింది.

"రారవి! నిన్నింటి దగ్గిర వదిలిపెట్టి నేడు వెళ్లాను"

"రవి ఏదో అనబోయాడు"

"రా ఎక్కు బాబు" అన్నది రవి ఆశ్చర్యంగా ఆమె వంక చూసి కారెక్కేడు

"బాబ్" ముందు కారాపి "రవి అయిస్ క్రీం" తింటావా?"అంది కొంతగా ఎన్నడూ చూడని వ్యక్తి అలా అడుగుతూంటే ఏం చెప్పాలో అర్థంకాక తికమక పడిపోయాడు

కారులోకి "అయిస్ క్రీం"అమ్మని ఆర్డరిచేసింది. రవి అయిస్ క్రీంతింటున్నాడు

"రవి మా ఇంటికి వెళదామా?" అంది

"అమ్మా! రాత్రయిపోయింది ఇల్లెక్కడో చెప్పండి పొద్దున్నే వస్తాను"

"ఎలా వస్తావ్ బాబూ? కారుపంపిస్తాను రా" అంది అయిస్ క్రీం తినడం అయిపోగానే రవి చిప్పిన చోట కారాపింది రవిని దగ్గిరగా తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకుని "వస్తావ్ కదూ?" అంది

అలాగే నన్నట్టుగా తలూపేడు రవి.

అప్పటికి చీకటి దట్టంగా అలముకుంది. రవి పరుగెట్టుకుంటూ వెళ్లిపోయాడు

పొలుగారే బుగ్గలూ అమాయికత్వమే కాకుండా తెలివి తేటలు కూడా సమానంగా ఉన్న రవి అచ్చంగా కిశోర్ ప్రతిరూపమే. కనుచూపుమేర రవి కన్పించే వరకూ చూస్తూంది పోయింది. రవిని గురించిన ఆలోచనలతో ఇల్లు చేరుకుంది

* * *

మెలకువ వచ్చినా లేవకుండానే పడుకుని కిటకీలోంచి ఆకాశం వైపు చూస్తోంది కల్పన బంగారు కాంతులీనుదూ లేత ఎండ మొఖంమీద పడులోంది రాత్రినుంచి రవి నడవం మనసులో మెదులుతూనే ఉంది. తన మనసుకి, మనుగడకి రాత్రినుంచీ సంఘర్షణ జరుగుతుంది.

"కలనా!...కల్పనా!!

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. కిశోర్ మొఖం ఆమె మొఖంమీద పెట్టి మళ్ళీ పిలిచేడు.

"సుప్రభాతం దేవి! తమ మధుర స్వప్నాలన్నీ చెరిపేసి సమక్షంలో నే నే విలిచేను విధేయుడిని. శిక్షించండి"—

లేచి వన్ మినిట్ అంటూ లోపలికి వెళ్లిపోయింది

తిరిగి మొఖం కడుక్కుని కాఫీ సరంజామాతో వచ్చింది

రేడియో ఆన్ చేసింది మధుర మధురంగా సంగీతం వస్తోంది

గదిలయిట పిలిసించిన పారిజాతాల పరిమళం గుబాళిస్తోంది

కల్పన అందించిన కాఫీ త్రాగేసి వెళ్ళి మంచంమీద కూర్చున్నాడు

"కల్పనా! ఇలారా" అన్నాడు.

అయిష్టంగానే వెళ్ళి పక్కనేకూర్చుంది

ఆదేశంగా దగ్గిరకి లాక్కుని ఆమె పెదవులని కవోలాలనూ వెర్రిగా ముద్దు పెట్టుకున్నాడు

"కల్పనా! ఇవాళ మనింట్లో పార్టీ ఏర్పాటు చేయాలి తెలుసా?"

"అలాగే!"

"ఎందుకో ఆపార్టీ!" అడగవేం అన్నాడు

"ఎందుకూ? అంది కాని వినదలచుకో లేదన్నట్లుగా దాలా పరధ్యానంగాఉందామె

అతని భుజంమీద తలవాల్చి ఇంకెటో చూస్తోంది.

కల్పన చేతిని తన రెండు చేతుల్లోకి తీసుకుని "నువ్వొట్టి అల్లా దానివి నామాట నువ్వనకు విస్మరించుకోకుండా ఏమో అలా దిస్తున్నావ్" నిస్తూర మాడేడు

కల్పన చిరునవ్వు నవ్వింది

"చూడు కల్పనా! ఇవాళ నవంబరు పదహారు మన పెళ్ళి రోజు అదీగాక నువ్వు ఎం. ఎ పాసయినాక మనం ఎవరికి పార్టీ ఇవ్వలేదు నీ ఫ్రెండ్స్‌కి ఫోన్ చేసి రమ్మను. లేదా పర్సనల్‌గా పిలవాలా నుంచే వెళ్ళపిలిచిరా"—కల్పన మౌనంగా వింటూంది

"చూడమ్మాడు నీతో షాపింగ్‌కి వచ్చి నిక్కావలసినవి కొనాలని ఎంత పయత్నించినా కుదరడంలేదు తొమ్మిది గంటలక ఒక మీటింగ్‌కి వెళ్ళాలి కాబట్టి ఏర్పాట్లని నువ్వే చూడాలి ఒకవేళ ఎదయినా అవసరం వస్తే మన శ్రీనివాసన్ గారిని రమ్మని ఫోన్ చెయ్యి" కల్పన మొఖంలోకి చూస్తూ అన్నాడు అలాగే! అంది.

"మరో కప్పు కాఫీ కావాలి-అన్నాడు. లోపలికి వెళ్ళి కాఫీ తెచ్చి అందిస్తూ "మళ్ళీ మీరు రావడం "రేపే కదూ" అంది

"ఇన్నట్లు లేస్తున్నావ్! సాయంకాలం అందరికీ పార్టీ అని చెప్పి రేపు వస్తానా?- దొంగకోపం అభినయించేడు.

కల్పన నవ్వింది మధురాతి మధురంగా దగ్గిరగా వచ్చి కల్పన చెయ్యి పట్టుకుని వెళ్ళిరానా?" అన్నాడు.

"త్వరగా రావాలి" అంది గోముగా. "అలాగే" అంటూ వెళ్ళిపోయాడు.

అతని వెంట హాల్లో వరకూ వచ్చింది అతని కారు వెళ్ళిపోయేదాకా చూస్తోంది. అంతలోకి గేటుముందు కారాగడం ఒక్క, పరుగులో రవి వచ్చేసి "గుడ్ మార్నింగ్" అంటి అటూ పక్కన కూర్చోడం జరిగిపోయాయి

రవి అంటూ గుండెల కదుముకుని బుగ్గలమీద ముద్దుల వర్షం కురిపించింది అంత వరకూ హృదయంలో మా పరిసరాల్లోనూ, అవరించి ఉన్న భయంకరమైన నిశ్శబ్దం కనిపించకుండా పారిపోయింది మధురమైన మాటలతో ఏవో ప్రశ్నలు వేసూ ఇల్లంతా కలయి తిరుగుతున్న రవిని చూసుకుని చూసుకుని మురిసిపోయింది.

"రవి మరిచిపోయాను మనం అలా షాపింగ్‌కి వెళ్ళాలి అదిగాక ఇవాళ సాయంకాలం మనింట్లో పార్టీ ఉంది లేటుగా వస్తానని మీ అమ్మతో చెప్పు"- అంది

"ఎలా? ఏం చెప్పాలి ఆంటీ?"-

అమాటకి ఉలిక్కి పడింది ఏమని జవాబివ్వగలదు!

"ఆంటీ! అయిడియా! అయితే నువ్వేం అనుకోకూడదు."

"ఏమిటి"-

ఉండు అంటూ ఫోన్ దగ్గిరకి వెళ్ళిపోయాడు

"నేను డాడీ రవిని మోహన్ బాళ్ళింటి దగ్గిరనుంచి మాట్లాడుతున్నాను గానీ మేమంతా గండిపేట వెళ్తున్నాము రాత్రి కొంచెం లేటుగా వస్తానని అమ్మతో చెప్పండి

అలాగే నీళ్ళ దగ్గిరకి పోను ప్రామిస్ డాడీ! అంటూ ఫోన్ పెట్టేసి అంటి ఎలా ఉంది నాప్లాన్?- అన్నాడు

"బహ్మాండంగా ఉందిగాని నీ కేం స్వీట్స్ కావాలి?" అంది

"గులాబ్‌జాం అయిస్ క్రీం"-అన్నాడు

"నాయర్ వింటున్నావా?" అంది గట్టిగా

"అలాగేనమ్మా" అంతకన్నా గట్టిగా జవాబిచ్చేడు వంటింట్లోంచి నాయర్

డైనింగ్ హాల్లోంచి నవ్వులో మాటలూ విన్పించేసరికి ఎవరొచ్చారా అనుకుంటూ కిశోర్ అక్కడికి వచ్చేడు మరింత ఆశ్చర్యంతో ఆదృశ్యం చూసేడు కల్పనా రవి భోజనం చేసున్నారు

రవి ఏదోమాటలు చెప్పి జోక్ చేస్తూంటే కల్పన విరగబడి నవ్వుతోంది ఆ మె మొఖంలో అనిర్వచనీయమయిన ఆనందం తొణికిసలాడుతోంది

బాళ్ళిద్దరిది కొత్తలోకం అనే లా పంసరాలని కూడా మరిచిపోయి నవ్వుకుంటున్నారు. వాళ్లకి తెలియకుండా నెమ్మదిగా వాళ్ల వెనకాల వచ్చి నిలబడ్డాడుకిశోర్ ఎదురుగా నిలబడ నాయర్‌కి మాట్లాడవద్దని సైగ చేసేడు కిశోర్‌కి ఈ దృశ్యం కన్నుల పండువుగా ఉంది కల్పనని అంత ఆనందంగా ఎన్నడు చూడలేదతను.

"అయితే రవి నాదొక సందేహం' అంది కల్పన "అడుగు"—

ఒకవేళ మీడాడీ గనుక ఇక్కడికి వస్తే ఎలా?"— "ఎలా ఆంటీ?" అన్నాం తినడం మానేసి భయంగా చూడసాగాడు.

"అరే అన్ని వట్టి తిరుగుళ్లేనా? తిలేవాడివి మీ డాడి గనక ఎస్తే నేను చూసానుగా మరొక్క గులాబ్ జాంతను"అంటూ కొసరి కొసరి తినిపించింది ఆమె కుర్చి వెనకాల నిలబడి "కల్పనా" అన్నాడు

ఇద్దరూ ఉలిక్కిపడి ఒక్కసారి వెనక్కి చూసేరు రవి భయంగా కల్పన చెయ్యి పట్టుకున్నాడు.

"నికేం భయంలేదు రవి అనిస్వాగతం! అంది కిశోర్‌ని చూస్తూ

కల్పన కెదురుగా కూర్చుంటూ "ఏంటా? గండిపేటకి వెళ్తున్నావా? రాత్రి ఎసావా? కొపం నటిసూ పళ్ళంచేదు

"సార్ తగ్గండి వాడినేం అనడానికి వీల్లేదు" కల్పన సపోర్ట్

రవి మాత్రం తలెత్తి చూడకుండా భోజనం ముగించి అక్కడి నుంచి వెళిపోయాడు

"ఏదెలా వచ్చేదు కల్పనా? ఆత్రంగా కల్పన మొఖంలోకి చూస్తూ అడిగేడు.

"జాకతశీయంగా"—

(ఇంకా ఉంది)

అధికశ్రేణిలో అందమైన
మొసాయిక్ టైల్స్
మీ ఎంపిక నిమిత్తం నిరీక్షిస్తున్నాయి
మెట్రోటైల్స్ అండ్ సిమెంట్ వర్క్స్
సిద్ధంబర్‌బజార్ హైదరాబాద్ ఫోన్ : 43930
విశిష్టమైన శీఘ్రసేవ చేయగలము

మీ అందానికి ప్రతిబింబం
అందరు మెచ్చే, అందరికీ నచ్చే
బెనారస్, కంచి, ధర్మవరం ఆర్ని, గద్వాల్
మేలు రకం పట్టు చీరెలు
ఆధునిక డిజైన్లలో లభించే ఏకైకషావు
లక్ష్మీ వెంకటరమణ
బెనారస్ సిల్క్‌హౌస్
(గద్వాల షాపు)
జనరల్ బజార్, సికిందరాబాద్, ఫోన్ నం. 74085
(artex)

ట్రాన్సిస్టర్లు, టార్చిలకు, జనసేవారి సహకారంతో
తయారుచేసిన డ్రైబ్యాటరీలకు [లీక్-సీల్డ్]
జిల్లావారీగా
సబ్ డిస్ట్రిబ్యూటర్లు
కావలెను
వినియోగదార్ల వస్తువుల విక్రయంలో అనుభవంగలవారు, ఎట్టుబడి పెట్టగలవారు బ్యాంకు రిఫరెన్సునిస్తూ దగువ చిరునామాకు వ్రాయండి.
పోస్టుబాక్స్ నెం 1550.
సికిందరాబాద్

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి..."

కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి!
కాల్గేట్ టూత్ పౌడరుతో అధునాతన దంత సంరక్షణ పొందుపైనది—దాని కలిగి రక్షణకరమైన రుచిని మీరు ఎంతో మెచ్చుకుంటారు! మీ కుటుంబం కోసం ఈ నాడే ఒక డబ్బా కొనండి!
TP.G. 20.73

సుజాతకు 'ఉత్తమ విద్యార్థి' పతకము!
'హార్లిక్స్' ఆమెను చలుకుగా, హుషారుగా ఉంచుతుంది.

రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది, రోజుల తరబడి ఆరోగ్యమునకు రక్షణనిస్తుంది.
"సుజాత ఆదర్శప్రాయమైన విద్యార్థిని. ఎల్లప్పుడూ ఎంతో చలుకుగా, హుషారుగా ఉంటుంది!" అంటారు ఆమె టీచరు.
ఆమె అలా ఉండడానికి సుజాతయొక్క తల్లి ఆరోగ్య భీమా అనదగు మీగడగల 'హార్లిక్స్'ను ఆమెకు ప్రతి రోజూ తప్పకుండా యిస్తుంది. బలమును, రోగనిరోధక శక్తిని కలిగించుటలో సహాయపడుటకు 'హార్లిక్స్'లో జీవాధారమైన మాంసకృత్తులు మరియు పోషణసారములు ఉన్నాయి. అందువలనే అది అదనపు శక్తిని యిస్తుంది.
దాదాపు 100 ఏళ్లాయి తల్లులు 'హార్లిక్స్'ను నమ్ముకొన్నారు మరియు డాక్టర్లు దానిని సిఫార్సు చేస్తున్నారు. ఒక్క భారతదేశములోనే కాదు— ప్రపంచమంతటా.
అవును, మచిత్ర ఆమె కుటుంబమును ఆరోగ్యముగా, శక్తి ఉత్సాహములతో ఉంచుటకు 'హార్లిక్స్'ను నమ్ముకొంటుంది. మీరూ అలాగే చేయగలరు.
'హార్లిక్స్'-మంచి పుష్టికరమైనది


"'హార్లిక్స్' కుటుంబములో అందరికీ పుష్టిని చేకూర్చడానికి ప్రధాన సాధనం.
దాని సహజమైన మాంసకృత్తులు, విండివర్తములు, ఖనిజములు మరియు విటమిన్ల సాటిలేని మిశ్రమము ఎక్కువ ఆరోగ్య లాభములను కలిగిస్తుంది మరియు బలపరుచుతూ రోగనిరోధక శక్తిని చేకూరుస్తుంది. అది ప్రత్యేకముగా తయారుచేయబడినది కనుక జీర్ణశక్తి దెబ్బతిన్నవారు కూడ దానిని సులభముగా అరిగించుకోగలరు. నాకు తెలిసిన మంచి ఆరోగ్యమైన కుటుంబములు ఆరోగ్యముగా, శక్తి ఉత్సాహములతో ఉండుటకు 'హార్లిక్స్'ను నమ్ముకొంటాయి."
'హార్లిక్స్' రెజిస్టరుచేయబడిన ట్రేడ్ మార్కు.

భోజప్రశ్నాభ్యుదయము

(శిష్ట పేజీ తరువాయి)

'మడిగెల'లోనుంచి, మలయానిబడను"దళబాయి"తో "మన్మథుడ"ను "సావుకారి" కీర, కారికా, పిక్, భ్రమర ప్రముఖ ప్రసిద్ధ జనులు బేరములు చేయుకొనుచుండగా అమ్మెడివారికి "సంతలో" యనునట్టున్న రట ఆ వీటి చుట్టుగల యుద్యానవనములు

వైపద్యమున కొన్ని ప్రాంతీయ పారిభాషిక పదములు ప్రయోగింపబడినవది "మడిగే, దళబాయి, సావుకారి, సంత" యనునది పాలమూర్మండలమునకు చెందినవిది

నానాదేశ నామములకొక పట్టికగా కవి రచిత పద్యమువలన వెల్లడియగుచున్నది పూర్వకవులందరును యీ దేశముల తెలిపియుండినవారే

"అంగ, వంగ, కళింగ, బంగాళ, చోళ, నేపాళ, మాళవ, మళయాళ, గౌళ పాంచాల, కేరళ, బర్బర, గూర్జర, కోసల, కొంకణ, టెంకణ, త్రికర్ణ, సుదేష్ణ కేళయ, కరూశ, మరాట, లాట, కర్నాట, వేది, సాల్వ, ద్రవిడ, మద్ర, సాముద్ర సింధు, గాంధార, యుగంధ ఆంధ్ర, శూరసేన, మాత్స్య, కాశ్మీర, సౌవీర, మగధ, విషధ, కుంతల, అవంతి కుకురు,సుహ్మ, శకట, కార్ణవ, పాండ్య, పౌండ్రక, విదేహ యవన,సౌరాష్ట్ర" దేశాధిపతులు సామంతరాజులుగా భోజవిభుని చక్రవర్తిత్వము నంగీకరించినవారని వర్ణించాడు

అష్టాదశపురాణములను కవి యీగీత పద్యమున వివరించాడు

గీ॥ ద్విద్వయము, మద్వయంబును, త్రితయంబు
గారుడ, స్కంధ,కూర్మ, లింగ,వచుద్వయంబు,లా, నారసింహ, పద్మాహ్వయంబు,
లగు పురాణంబు లయ్యితిహాసములు"

తాసెరి యున్నట్లు కవి పేర్కొనినాడు

కవి యెల్లప్పుడు సహజత్వమునే కాంక్షించుచున్నట్లు యితనివర్ణనలవలన సుబోధకముగా గలదు.

తండ్రి వెడలనడచిన తన చిన్న కుమారుని తల్లి కన్నుల కరువుదీరజూచు సందర్భమున వర్ణితమైన పద్యము

"పయ్యదకొంగు, జీర, కుచబారము, జార, ప్రయాధరద్వయం
బయ్యెదపొలుగార, [illegible]
[illegible]
నెవ్వగా మీరనేగె న
తొయ్యలి లోచనాబ్జముల తోయకణావ
ళులూరనీ గతిన్"

ఇంకా తనయనిజూచి వగచి, వగచి, దీవనలిచ్చి, సకలశాస్త్రాదిపతుల దనపట్టివి కాపాడుమన్న పద్యము హృద్యముగారచితమైనది బాలుర కంగరక్షగట్టు పద్ధతినిందు దెలియజేశాడుకవి.

"నాపట్టి చేపట్టి కాపాడుడెంద"యని ప్రార్థించి, కుమారుని కంగరక్ష కట్టినదట

బాలుడు యుద్యానవనములో సరస్సీరమున శయనించి యున్నంత శ్రీ సూర్యనారాయణ భగవానుడు స్వప్నసాక్షాత్కారము నొసంగిన విధము భాగవత పద్యమును స్ఫురణకు దేకమానదు

"శ్రీయుత రత్నహాటక కిరీటముతారు
సరోజరాగరే
ఖాయుత మూర్తివాడు, హరిదశ్వుళ
తాంగము నెక్కువాడు, లా
యాయువతి మనోహరుడు"...అను నీ
పద్యము.

"నల్లనివాడు పద్మనయనంబులవాడు" అను పద్యమునకు సాటిరాజనును ఆసందర్భమున జగద్భక్తుండగు సూర్యభగవానుడు గటాక్షించి, నెఱింగించిన శ్లోకరచన మిట్లున్నది

"కిం కరోతి నరప్రాజ్ఞా
ప్రేర్యమాణ సుకర్మలిః
ప్రాగేవహిమనుష్యాణాం
బుద్ధిః కర్మానుసారిణీ॥

మనుష్యుడు ప్రాజ్ఞుడైనను తన కర్మంబులచే నెయ్యది పేరేపింపఁ జరునో యట్టి కార్యంబొనర్చును. కావున యెల్లమనుజులకుఁ గూడ ప్రాక్తన కర్మమును గూడి బుద్ధి జరించునని శ్లోకార్థము

కవియొక యుద్యానవనమును వర్ణించిన విధమిట్లున్నది.

గీ॥ సరసభావంబనన్ సముత్సాహమగుచు,
మరియు చన్నక మాలికా, మత్తకోకి
లాదులవెలయు తమ్మహోద్యానవనము"
... ...

ఇందు కవిని గూఢముగా తనరచితమైన కావ్యము సరసము, పాఠకులకానందము గల్గించుటకు దోహదమై, చన్నకమాలికాది వృత్తరచనలు. అటువెలది గీతరచనలతో సంబరితమై ఆహ్లాద మొనరించునని" తెలిపినట్లయినది

మరియొక చోట రాతి గాంధర్వ విధిని వివాహమాడి, యురుదయమున తన ప్రేమికుడు కాడసి యరిగి, అరుదైన తూసుర కుమారుని పద్మావతియను రాకుమార్తె సీసదించు సందర్భమున వెలిశ తెయగు విర్వ మూధరి చక్కని నీతిని బోధించినది.

"బధిరుడైన జరుండైన, పంగుడైన
రోగ సంకీర్ణుడైన, కురూపియైన,
పామరుండైన బడుగైన పతిని విడువ
జనదు, కులశీలములగల సాధ్వికెందు"

కొండయాచార్యకవి తాంబూలద్రవ్యముల నిట్లు తెలిపియున్నాడు

".....యాలకుల్, లవంగాలును, జాతికాయలును, కస్తురియుం
గపురంపుటాపి బాగాల, పరంజి నీరెసగు కైరవకుల్
కవళించునట్లు తాంబూలము పంచుటాకుమదుపుల్....."
మహారాజు

యానాటి ఆనులు వాడుచున్నట్లు కవి రచనవల్లవిదితమగుచున్నది. సర్వ భూపాల కపుర సలను వర్ణిస్తూ కవి.

"బుధుల్, కవీంద్రులున్. సతతమున్ గయిపార మొనర్చ వంది మాగధ పరిహాసకుల్, హితులు, గాయక నాయకులున్, విచిత్ర వేత్ర దరులు, ధారుణీపులు, ప్రధానులు, నృత్యకళాను కూలప్రాధ్వవళలోవనల్, పరిజనంబులు"...

గొలుచు చుండగా కొలువుదీర్చి యున్నాడని వర్ణించాడు.

సౌధేంద్ర భూపతికి సచివుడుత్సాహగుపుడు బాలార్క నృపతభూజం గూర్చి సౌందర్య వర్ణన జేయు సందర్భమున శ్రీనాథ మహాకవిసాటి కవియేమొననిపించు నీ పద్యములు చూడండి!

"విరులు నవ్వులు, నీలపు
సరులా నెఱిబాలు గురులు, చన్నక
కుసుమంబు
జరులా కుచములు, కదిరీ
తరులా పెందొడలు, భోగర తరశేషణ
కున్" మరియు, "రూపదన్యయనియు,
శృంగారకలన మనియు రమణిగాదుహార
మణియని యు" వర్ణిస్తూ

"యోరః సుధారసంబుఱిగి, యోర
విశాల విలోకనద్వయం,
బొర మొగంబు చక్కదన, మొర
చనుంగవనమ్బు, నిబ్బరం
బొర పిఱుందు తిన్నదనమొర పదం
బుల గల్గు మార్దవం
బీ రమణీ మణిన్ గనిన నేరికి కోరికె
ఆరకుండునే"

అంటూ "ఆరదాని జూడ యర్థంబు జూడగా, బ్రహ్మకైన పుట్టు— రిమ్మ తగులు"యను లోకోక్తిని దలపించునట్లుగా అంగాంగ వర్ణనలు చేశాడు కవి.

కేవలము 'కుచ' వర్ణన చేశాడొక పద్యములో,

"సరసంపు పూలదెండ్లయి
పరిమళ మిశితంబులై నలంగరుగిండ్లయి
మరుదాడు నిమ్మపండ్లయి,
తరుణీపాలిండు లొగరదగియె-"నని

"సుమతికిన్ సియ, గేహిని, మోహినీ స్వరూప నటన హంసగామినీ, భామినీ!" యనీ వర్ణించుట జరిగినది

పాండురంగ మాహాత్మ్యమున "సుశీల" "వరుగు", వంచితవేషధారి, కుహనావటువగు శ్రీమన్నారాయణుడు భుకాపేక్షియై" యింటికి రాగా భోజనాది సర్వాపూపములు చెల్లిపోగా యేమిచేతునని సర్వజగస్సాక్షియగు "అగ్ని"ని ప్రార్థించినట్లు, యీ పద్యమున పద్మావతి జగద్భక్తుండగు సూర్యభగవానుని ప్రార్థించిన యీపద్దెమును పరిశీలింతము.

"జయశీలుండవు, కర్మసాక్షివి, జగద్భక్తుండవున్, పద్మినీ
ప్రియనాథుండవు, నల్లజాదిప పురారి
స్వర్ణగర్భ స్వ రూ
ప యుత బ్రాజిత మండలుండవ, ఖిల
జనార్తి సంప్రోత పా
త్ర యశ స్సారుడవంచు నాత్మను
దినేం దానిన్ జనకంసిం చెదన్"

అంటూ నాదర త్వదీయాంశంబువాదేని మనోవాక్కాయ కర్మంబుల పతివ్రత నైతినేని సౌర భూపతికి నన్ను గానరాకుండ గాపాడుమని ప్రార్థించినది

చిత్ర విచిత్రములైన శిల్ప నైపుణ్యాచిత్రములు కలిగి గదులలోను, కుడ్యములందును నిచినటట అందు దశావతార వర్ణనము గావింపబడినది. శ్రీ మహావిష్ణువు మోహినీ వేషధారియై అమృతమును పంచుచిత్రపటకమున్నదట. అప్పటున శ్రీకృష్ణుని బాల్య క్రీడల వర్ణించునపుడు "తురగవర్గ నాళ్ళారగద; సర్వలము సీసము" ప్రయోగింపబడినవి

కస్తూరీ తిలకం లలాటఫలకే - వక్షస్థలే కౌస్తుభం" అన్న శ్లోకాధారముగా గన్పించు నీ క్రింది శ్రీకృష్ణుని వర్ణనము మనోహరముగా నున్నది

సీ॥ మురిపెంపు నాసాగ్రముక్తాఫలము బాని,
మోహనంబైన కెమ్మోవిబాని,
నర్థచంద్రుని గేరు నలిక భాగము బాని,
మొలకనవ్వులు జిల్కు మోముబాని,
కందర్ప శతకోటి సుందరుడగుబాని,
దాంనీనిన బొడ్డు తమ్మిబాని,
కడలి బుట్టిన మానికపునేవళము బాని,

(మిగతా 6వ పేజీలో)

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం
10 2-2 ఎ.సి. గార్డ్స్
పోస్టుబాక్స్ నెం: 15
హైదరాబాద్-500004

టెండర్ నోటీసు

బాగానడుస్తున్నవి "యుధాస్థితి పద్ధతి పైన" దిగువ తెల్పిన వాలుగు పోలీస్ జీపులు కొనుటకు అభిలాషగల కొనగోలు దార్ల నుండి సీలువేసిన టెండరు కోరబడుతున్నవి

(1) విశాఖపట్నం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, డిస్ట్రిక్టు మేనేజర్ కార్యాలయంలోని ఒక జీప్

(2 హైదరాబాద్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజినల్ మేనేజర్ కార్యాలయంలోని మూడు జీపులు.

అమ్మకం నియమ నిబంధనలతో టెండర్ ఫారం, 15-6-73నుండి30-6-73 వరకు ఫారం సెట్కు రు 5/-(అయిదు రూపాయలు) చెల్లించి సీనియర్ రీజనల్ మేనేజర్ కార్యాలయం- ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్-4 మరియు డిస్ట్రిక్టు మేనేజర్ కార్యాలయం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం నుండి పొందవచ్చును వాహనాలను పైన పేర్కొనబడ్డ కార్యాలయములలో 30-6-73 వరకు పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును సక్రమంగా పూర్తిచేసిన సీలువేసిన టెండర్లు సీనియర్ రీజనల్ మేనేజర్; ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 5-7-73 తేదీ మధ్యాహ్నం 15-00 గంటలలోపు అందజేయవలెను స్వీకరించిన టెండరు నోటరులు టెండర్ల సమక్షంలో 5-7-73 మధ్యాహ్నం 16-00 గంటలకు హైదరాబాద్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసుతో తెరువబడును.

బ్రిగ్ జి ఎమ్ నయీద్
సీనియర్ రీజినల్ మేనేజర్

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

శ్రీ పురుషులు నరములు బలహీనముచే కృషించుచు దిగులు పడవద్దు ఉబ్బసము (దమ్ము) కుష్ఠు బొల్లి చర్మ వ్యాధులు, కడుపులోనొప్పి, పెరుగు, పోస్టు ద్వారాకూడా చికిత్స చేయబడును
శ్రీ బాలాజీ వైద్యశాల డా॥ దేవర
టి బి రోడ్ తెనాలి ఫోన్: 651
బాంచి: 9డి, శివాజీస్ట్రీట్, మద్రాసు-17.



ROLLING SHUTTERS

హైదరాబాద్ ఫోన్: 62316

నవజీవనం
నవోత్సాహాన్ని పొందుటకు
డా॥ కె ఎం ఐ చౌదరి
(గవర్నమెంటు రిజిస్టర్డ్‌తో)
